స్థాపితము 1926 రిజిస్టరు నెం, ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 292 :: :: హైదరాబాద్ గురువారం 9-11-1961 :: : 4 పేజీలు 7 నయాపైసలు

కెన్యా స్వాతంత్ర్యంపై సంప్రదింపులు

లండన్, నవం 8: కెన్యా ఆఫ్రికన్ జాతీయ నాయకుడు జోమో కెన్యాటా అతని ప్రతినిధి వర్గం నేడు బ్రిటిష్ వలసపాలన కార్యదర్శి రెజినాల్డు మోడ్లింగ్‌ను కలసి వచ్చే, ఫిబ్రవరి మొదటి తేదీన కెన్యాకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వవలసినదిగా కోరారు. కెన్యా స్వాతంత్ర్యంపై వీరిసంప్రదింపులు శుక్రవారంవరకుకొనసాగుతవి. కెన్యా (నేషనల్ యూనియన్) ప్రతినిధి ఒకరు నేటి సంప్రదింపుల వివరాలను తెలుపుతూ ఫిబ్రవరి మొదటి తేదీన స్వాతంత్ర్య ప్రదానముతోపాటు జనరల్ ఎన్నికలు జరిగిన మీదట రాజ్యాంగ రచనకు ఉపక్రమింపబడుతుందని సూచించాడు.

చెవిటివారికి విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, నవంబరు 8

చెవిటివారికి ఇచ్చే భారతప్రభుత్వ స్కాలర్‌షిప్పుల నిమిత్తమై 1961-62 వ సంవత్సరానికిగాను కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఎనభైముగ్గురు అభ్యర్థులను ఎంచుకున్నది. వీరిలో 20 మంది అభ్యర్థులు శాశ్వతాలికంగా ఎంచుకోబడినారు. ఎంచుకోబడిన అభ్యర్థులలో యీక్రిందివారు కూడా ఉన్నారు. కుమారి ఆశాలత, కుమారి జె. శరమ్మ, శ్రీ ఎస్. రామదాస్, శ్రీకమలేశ్వర మూర్తి, శ్రీ టి. రామమూర్తి, శ్రీ ఎస్. నరసింహన్, శ్రీఎస్.బి.ఎస్. ప్రసాద్. శాశ్వతాలికంగా ఎంచుకోబడినవారిలో యీక్రిందివారు కూడా ఉన్నారు. శ్రీడి.రమేశరావు, శ్రీఉమామహేశ్వరనాయుడు, శ్రీఎం. కొండయ్య.

10151560

ప్రపంచ సమస్యలపై నెహ్రూ కెన్నడీ ఇష్టాగోష్ఠి సంప్రదింపులు

దక్షిణవియత్నాం సమస్యా పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ

లావోస్‌లో పరిస్థితుల చక్కబెట్టడానికి కృషి జరుగవచ్చు

వాషింగ్టన్, నవంబరు 8

భారతప్రధాని శ్రీనెహ్రూ— అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నడీ మూడవమాయి కలుసుకొని నేడు ప్రపంచ సమస్యల చర్చించారు. వీరు సోమవారంనాడు న్యూపోర్టులో మొదటిదినం సమాలోచనలు ముగించుకొని మంగళవారంనాడు వాషింగ్టన్ చేరుకున్నారు. నిన్నకూడా వారుమొత్తం 7న్నర గంటలసేపు చర్చలు జరిపారు.

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు దుండగాల్ని ఎదురించేందుకు అమెరికా తన సైనిక బలాన్ని పంపే బదులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషింపబడుతున్నాయని తెలుస్తున్నది.

దక్షిణ వీత్నాంలో నోడిన్‌దియం పరిపాలనను బలపరచడానికి జనరల్ మాక్స్‌వెల్ టేలర్ సిఫారసు ప్రకారం అమెరికా తనబలాన్ని పంపించే విషయంలో ఇంకా తుదినిర్ణయము తీసుకోలేదు రెండుమూడురోజుల్లోనే ఆ నిర్ణయం గైకొనబడగలదు. అయితే ఆ ప్రాంతంలో యుద్ధ చర్యలకు పూనుకోవడంవల్ల శ్రీ నెహ్రూ తనప్రవైముఖ్యాన్ని కెన్నడీకి తెలియబరిచారు. ఈవిషయంలో ఇరువురూతమకు అభిప్రాయ భేదాలున్నట్లు స్పష్టంగా అంగీకరించినట్లు తెలిసింది. పైగా లావోస్ కమిషన్ (ఇండియా అధ్యక్షస్థానంలో ఉన్నది) ద్వారా ఏదైనా కృషిజరిగిదక్షిణ వీత్నాంలోనికమ్యూనిస్టు గెరిల్లాలకు రష్యానుండి ఆయుధాలు, సామగ్రి దక్షిణ లావోస్ గుండా సప్లయి చేయబడకుండా నిరోధించడంజరుగవచ్చునేమో అనికూడా కెన్నడీ ఆశించినట్లు కనిపిస్తున్నది. దక్షిణ వీత్నాంలోని కమ్యూనిస్టు గెరిల్లాలు దాదాపు 20 వేలమంది ఉంటారని అమెరికా స్టేట్ శాఖ అంచనా వేసింది.

గతరాత్రి వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ప్రధానినెహ్రూ గౌరవార్థం విందు చేశారు. శ్రీ మతి ఇందిరాగాంధి కూడా హాజరైంది. ఆతరువాత ప్రధాని నెహ్రూ కుమార్తెతోసహా వైట్ హౌస్‌లో జరుపబడిన విందుకుకూడా హాజరైనారు.

నేటి సంప్రదింపులు

నెహ్రూ కెన్నడీలు మూడవమారు నేడు సమావేశమయి ప్రపంచ సమస్యల చర్చించారు.

నేటి సమావేశంలో ఈ ఇద్దరు నాయకులతోపాటు సెక్రెటరీ ఆఫ్ స్టేట్ డీన్‌రస్క్ భారతదేశములో యు.ఎస్. రాయబారి గాల్‌బ్రెయిత్ అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫిలిప్స్ టాల్‌బట్ భారతదేశం వజ్ఞాన విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి ఎం. జె. దేశాయి వాషింగ్టన్‌లోని భారత రాయబారి బి. కె నెహ్రూ పాల్గొన్నారు.

కెన్నడీ-నెహ్రూల సమావేశము తొంబది నిమిషాలసేపు జరిగింది.

పరస్పరం వీరు ప్రపంచ సమస్యల ఒకరి అభిప్రాయము మరొకరు గ్రహించుకున్నారని తెలుస్తున్నది. క్యూబా బెర్లిన్‌లలో అమెరికా విధానం దెబ్బతిన్నందున అమెరికన్ ప్రతిష్ఠను ఇనుమడించడానికి ఇరాన్ నియత్‌నామ్ లావోస్ బెర్లిన్‌లలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి తగుచర్యల తీసుకోనడానికి కెన్నడీ ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది కెన్నడీ ఇప్పుడు వియత్‌నామ్‌కు అమెరికన్ నావ్యాన్ని పంపేబదులు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ఆలోచిస్తున్నారట.

నెహ్రూకు కెన్నడీ అపూర్వ ప్రశంస

న్యూపోర్టులో ప్రయివేట్ చర్చల అనంతరము నెహ్రూ, కెన్నడీలు విమానములో వాషింగ్టన్‌కు నిన్న చేరుకున్నప్పుడు 21 శతఘ్నులు పేల్చబడి సర్వసైనిక లాంఛనాలతో బహ్మాండమైన స్వాగత మివ్వబడినప్పుడు శ్రీనెహ్రూను సమాహ్వానిస్తూ అమెరికా అధ్యక్షుడు కెన్నడీ భారతప్రధాని శ్రీ నెహ్రూను అబహాంలింకన్, ఫ్రాంక్లిన్ రూజ్వెల్టులవంటి ప్రపంచ నాయకుడుగా ప్రశంసించాడు.

శ్రీ నెహ్రూ కృతజ్ఞతలు తెలుపుతూ ఉభయదేశాల స్నేహసంబంధాల్ని ప్రస్తావించి కెన్నడీ ప్రపంచములో శాంతి, స్వాతంత్ర్యాలకై కాపిస్తున్న కృషి సర్వ విధాలా విజయము కావాలని ఆశించారు.

వాషింగ్టన్‌కు వచ్చేముందు నెహ్రూ-కెన్నడీలు రోడ్ ద్వీపంలో న్యూపోర్టువద్ద హామర్ స్మిత్ అను చోటసోమవారమునాడుగడిపిచర్చలు ప్రారంభించి ఉన్నారు. ఆగ్నేయాశియా, దక్షిణవీత్నాం, లావోస్ సమస్యల్ని వారు చర్చించినట్లు ఇండియాలోని అమెరికా రాయబారి (నెహ్రూ పర్యటన సందర్భముగా ఢిల్లీనుండి ముందుగా వెళ్ళాడు) గాల్‌బ్రైత్ తెలిపాడు. ఇరువురి చర్చలకూ అజెండా ఏమీలేదనీ ఇష్టాగోష్ఠిగా చర్చలు సాగించుకుంటారనీ కెన్నడీ పత్రికా వ్యవహారాల కార్యదర్శి పీరీ సాలింగర్ అన్నాడు.

వాషింగ్టన్ విలేఖరులు తమ పత్రికల్లో యీ స్వాగత మంత బ్రహ్మాండమైన స్వాగతం అమెరికా చరిత్రలోనే తామెరుగమని వ్రాశారు. ప్రోటోకోల్‌ను ప్రక్కకు త్రోసివేసి కెన్నడీ స్వయముగా ప్రకటనచేస్తూ తన స్వాగతంలో నెహ్రూను "మిస్టర్" అని సంబోధించకుండా ప్రధాని అని సంబోధించడము ఒక విశేషం. ఉభయ దేశాల మధ్య సగం ప్రపంచము విస్తరించుకొని ఉన్నప్పటికీ ఇండియా స్వాతంత్ర్య పోరాటపు దినాల్లోనూ ఇప్పటి గడ్డురోజుల్లోనూ కూడా ఇండియాపట్ల అమెరికన్ల గౌరవ భావము ఎట్టిదో మీకూ తెలిసినదేనని కెన్నడీ విన్నవించాడు.

ప్రధాని నెహ్రూ కృతజ్ఞతలు తెలుపుతూ మా స్వాతంత్ర్య సమర దినాల్లో అమెరికా నాయకుల్ని అమెరికా విజయాల్ని తలపోస్తూ స్ఫూర్తి గ్రహించేవాళ్ళం అని పేర్కొన్నారు. ఇతరదేశాల స్వాతంత్ర్య విప్లవాలకూ ఇండియా స్వాతంత్ర్య పోరాటానికీ తేడాఉన్నదంటూ మహాత్మాగాంధీ నేతృత్వ వైశిష్ట్యాన్ని ఆయన ప్రపంచానికిచ్చిన ప్రేమాహింసల సందేశాన్ని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు కూడా.

నెహ్రూకు హామర్ స్మిత్‌లో బయలుదేరేముందు అత్యంత ప్రియమైన ఎర్రరోజాను కెన్నడీసతి బహూకరించింది. హామర్ స్మిత్‌లో ఇద్దరు నాయకులూ 2 న్నర గంటలసేపు చర్చలు జరిపారు, ఇరువురూ విమానములో కలసివస్తూ కూడా చర్చలు కొనసాగించారు

ఆఫ్రికా రాజ్యాల సమస్యలు, బెర్లిన్ సమావేశం, అణ్వస్త్ర ప్రయోగాల సమస్యకూడా నెహ్రూ-కెన్నడీలు చర్చించుకున్న ప్రధానాంశాలు రేపు ఇద్దరు నాయకులూ చర్చలు ముగించిన తర్వాత అధికార ప్రకటన వెల్వడుతుంది.

శుక్రవారంనాడు నెహ్రూ న్యూయార్కు వెళ్ళి ఐక్యరాజ్య సమితిలో ప్రసంగిస్తారు.

నదీజలాల వివాదంపై నెహ్రూవద్దకు రాయబారం

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి సూచన

హైదరాబాదు, నవం 8

నదీ జలాల వివాదం ముఖ్యముగా గుల్జారీ కమిషన్ పాక్షికవైఖరిగూర్చి ఆంధ్రప్రదేశ్ ఎం.పి లకు తెలుపడానికి లోకసభ సమావేశం ముందు వారి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసి తగునని ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజును కోరారు.

మంత్రి అల్లూరికి వ్రాసిన లేఖలో శ్రీ విశ్వనాథం ప్రధాని నెహ్రూ విదేశ పర్యటన నుండి తిరిగి వచ్చిన తర్వాత వారినికలువడానికై ఎం.పి ల ప్రతినిధి వర్గాన్ని పంపాలని 1951 ఒప్పందాన్ని మార్చకుండా ఉంచేందుకు ఆంధ్రప్రదేశ్ వాదాన్ని వారికి వినిపించాలని సూచించారు.

ఈ నదీజలాల వివాదంలో ప్రధాని ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేకూర్చలేకపోతే మన రాష్ట్రపు పార్లమెంటు సభ్యులు మంత్రి మండలి సభ్యులు రాజీనామా ఇచ్చి వైదొలగాలని ఇదే అభ్యర్థన తెలుపడానికి అర్హమైన విధానమని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

వీరు రేపువిజయవాడ వెళ్ళుతున్నారు.

బ్లాకు, జిల్లా, రాష్ట్రాలలో బహుమతులు

ఉత్తమ పంచాయత్ కమిటీలకు ఇవ్వడానికి ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, నవం 8

ప్రతి బ్లాకు ప్రాంతంలోను, ప్రతి జిల్లాప్రాంతంలోను, రాష్ట్రములోను ఉత్తమ పంచాయత్ కమిటీలకు బహుమతులను ప్రవేశపెట్టుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది.

బ్లాకులో ప్రథమంగా ఎన్నుకోబడు పంచాయత్ కమిటీకు రు. 1 00, జిల్లాలో ప్రథమస్థానాన్ని ఆక్రమించు పంచాయత్ కమిటీకి రు 5000, రాష్ట్రంలో ప్రథమ పంచాయత్‌గా నిర్ణయింపబడు దానికి రు. 15,000 బహుమాన మీయబడును.

బ్లాకు స్థాయిలో రెవిన్యూ డివిజనల్ అధికారి, సమితి అధ్యక్షుడు, జిల్లా వ్యవసాయ శాఖాధికారియే పంచాయత్ కమిటీబహుమతికి అర్హమైనదో సిఫార్సు చేస్తారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, పరిషత్తు అధ్యక్షులు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శి, పంచాయత్ కమిషనర్ సిఫార్సు చేయు కమిటీ సభ్యులుగా నుంటారు.

ప్రణాళికా సంఘంతో చర్చలకు రాష్ట్ర అధికారులు

1962-63 లో రాష్ట్ర ప్రణాళిక ఖర్చు కార్యక్రమాలపై ప్రణాళికా సంఘంతో 3 రోజులపాటు జరుగు చర్చల్లో ప్రధాన కార్యదర్శి నాయకత్వాన 28మంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారులు ఢిల్లీ వెళ్తారు చర్చలు యీ మాసం 15, 16, 17 తేదీలలో జరుగును.

1962-63 లో 55 కోట్లు ఖర్చు పెట్టాలని మొదట కార్యక్రమముండింది. కాని అది కాస్తా 53 కోట్లకు తగ్గించబడింది. ఈ తగ్గింపు కొన్ని ఆదాయాల విషయంలో యిబ్బందులున్నందున జరిగిందని ఒక అధికారి నేడు విలేఖరులకు తెలిపారు.

పులిచింతలపాడు వాగుపై రిజర్వాయర్‌కు మంజూరీ

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా వజ్రాలపాడు దగ్గర పులిచింతలపాడు వాగుపై రిజర్వాయర్‌ను నిర్మించుటకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది. పల్నాడు ప్రాంతంలో నివసించు చెంచు లంబాడీ తెగలకు మిక్కిలి ప్రయోజనకారి కాగల యీ రిజర్వాయర్‌పై రు. 10 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

...—

నార్వీజియన్ నౌకలో అగ్నిప్రమాదం

హోస్టన్, నవం 8

పేలుడు రసాయనిక పదార్థాలు క్రొవ్వుల తీసుకొనివెళ్ళే నార్వీజియన్ టాంకర్ గతరాత్రి హోస్టన్ షిప్ కాలువలో ఒక సామాను నౌకతో ఢీకొనడంవల్ల మంటలు ఏర్పడినవి, ఈ జ్వాలలలో చిక్కుకొని 25 గురు గాయపడినారు.

85 వందల టన్నుల ఈ నౌకనుండి మంటలు మరో నౌకకు గూడా వ్యాపించాయి.



ప్రణాళికా వారోత్సవాల సందర్భంగా ఈనెల నాల్గవ తేదీన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఏర్పరచబడిన కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీ సి. ఎస్. నాయుడు ప్రసంగిస్తున్న దృశ్యం.

గ్రామీణ గృహనిర్మాణపథకానికి భీమాసంస్థ సహాయం

కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు8

గ్రామీణ గృహనిర్మాణ పథకాలకు జీవిత భీమా సంస్థనుండి అదనపు సహాయాన్నందుటకు వీలేమైనా వున్నదేమో పనులు, గృహనిర్మాణ, సరఫరా మంత్రిత్వము పరిశీలించుచున్నదని తెలిసింది.

3 ప్రణాళికాకాలంలో రాష్ట్రాలు తమ ప్రణాళికలలో కేటాయించిన మొత్తాలుకాక అదనముగా భీమా సంస్థనుండి యెంత అవసరముంటుందో ఖచ్చితంగా తెలియజేయాలని కోరబడినవట. ప్రస్తుతం రాష్ట్ర ప్రణాళికలలో యీ పథకానికై మొత్తము రు. 12.70 కోట్లు కేటాయించబడినవి. ఈ మొత్తం సరిపోదని కృతము గృహనిర్మాణ మంత్రుల సమావేశం అభిప్రాయపడింది. తృతీయ ప్రణాళికలో 30కోట్లు కేటాయించాలనిగూడ సూచించబడింది.

రాష్ట్రాలు తమ అవసరాలను తెలియజేసిన తర్వాత భీమా కార్పొరేషన్‌తో సంప్రదించి అదనముగా యెంత సహాయం లభిస్తుందో నికరపరచబడుతుందట.

1957 లో ప్రారంభించిన గ్రామీణ గృహనిర్మాణ పథకం ఎన్నుకోబడిన 5,000 గ్రామాలలో గృహనిర్మాణ ప్రాజెక్టులను నెలకొల్పుటకు వుద్దేశించబడింది.

రెండవ ప్రణాళికా కాలములో కేంద్రం రూపొందించిన యీ పథకము 3 వ ప్రణాళికలో కేంద్రం సహాయపడు పథకముగాపరిగణింపబడుతుంది. అందువల్ల రాష్ట్రప్రభుత్వాలు కొంత మొత్తాన్ని కేటాయించాల్సివచ్చింది ఇపుడు బాడ కేంద్ర పథకం క్రిందే లెక్కించాలను విషయం ప్రణాళికా సంఘ పరిశీలనలో వుంది. అందుకు అంగీకారం కుదిరినా రాష్ట్రములు కేటాయించిన దానిపై కేంద్రమేమీ యివ్వదు కనుకనే భీమా సంస్థ సహాయము అవసరమైంది.

ఈ పథకం సంతృప్తికరంగా అమలు జరుగుచున్నదట. ద్వితీయ ప్రణాళికాకాలానికి 4,000 గ్రామాలు ఎంపిక చేసుకోబడినవి మిగతా గ్రామాల ఎంపికకూడ త్వరలో జరుగుతుంది. పథకం బిహార్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో మాత్రం అశాజనకముగా లేదు

ప్రధాని నెహ్రూకు అదౌలా సందేశం

లియోల్డువిల్లి, నవంబర్ 8

కాంగోలో సంక్షుభితంగా మారుతున్న పరిస్థితిపై కాంగో కేంద్రప్రభుత్వప్రధాని అదౌలా భారత ప్రధాని నెహ్రూకు ప్రత్యేక సందేశాన్ని పంపారు.

ఈసందేశం వాషింగ్టన్‌లో ప్రధాని నెహ్రూకు అందచేయబడింది.

కాంగోలో శాంతి స్థాపనకు వ్యవహారాల చక్కబెట్టడానికి సమితికి ఎక్కువ అధికారాలు ఇవ్వాలని అందుకై ప్రసిడెంట్ కెన్నడీ మరియు సమితిలోని ఆసియాదేశాల సహాయాన్ని సంపాదించ వలసినదిగా ఈసందేశంలో అదౌలా అభ్యర్థించాడట.

మిశ్రమ ప్రభుత్వాన్ని భగ్నంచేయాలని లేదు

పి. ఎస్. పి. ముఖ్యమంత్రికి అలా అనిపిస్తే తానుచేయగలిగింది లేదని శ్రీగోవిందన్ నాయర్

త్రివేండ్రం నవం 8

కేరళలోకాంగ్రెసు పి.ఎస్.పి మిశ్రమ మంత్రివర్గాన్ని భగ్నపరచాలన్నప్రయత్నం కాంగ్రెస్ పట్ల తనకేమీ కనిపించడంలేదని కేరళ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ నేడన్నారు.

బహుశా ఈవిషయాన్ని తానుప్రకటించడం మూడవసారి కావచ్చునని మాటిమాటికి యీ ప్రకటన చేయడం కూడా విసుగుగా ఉందని శ్రీనాయర్ విలేఖరుల ప్రశ్నలకు జవాబుగా అన్నారు. మిశ్రమ మంత్రివర్గాన్ని కాంగ్రెసు భగ్నపరచ దలుస్తున్నట్లు ముఖ్యమంత్రి అనిపిస్తే నేనేం చెయ్యగలను. నాకు మాత్రం అలాఅనిపించడములేదు అని ఆయనపేర్కొన్నారు.

పార్లమెంటు సీట్లకు ఎన్నికల కలయికను గురించిన ప్రశ్నకు జవాబిస్తూ కాంగ్రెసుకు వ్యతిరేకముగా పి. ఎస్. పి. యీ ఎన్నికలలో ముస్లింలీగ్ అభ్యర్థుల్ని బలపరుస్తుందనుకోనని శ్రీ నాయర్ తెలిపారు. ఒకవేళ ముస్లింలీగ్‌వారు స్వతంత్రుల్ని నిలుపదలిస్తే కాంగ్రెసేమి చేస్తుందన్న ప్రశ్నకు ఆయన అప్పటి పరిస్థితులమీద ఆధారపడి ఉంటుందనీ అలా అయినప్పటికీ ఎన్నికల రంగంలో ముస్లింలీగ్ ఉండదుకదా అనీ శ్రీ నాయర్ ప్రస్తావించారు. అన్నిసీట్లకూ కమ్యూనిస్టులు కూడా స్వతంత్రుల్ని నిలిపితే కమ్యూనిస్టులపట్ల కాంగ్రెసు విధానం కూడా మారుతుందాఅన్న ప్రశ్నకు ఆయన అందరూ ముస్లింలీగ్ మారాలని కోరుతున్నారనీ కాని కేరళ ముస్లింలీగ్ అధ్యక్షుడు బఫీతంగల్ అందుకు నిరాకరిస్తున్నాడనీఅన్నారు.

ఇండియాకు బ్రిటన్ హామీ

న్యూఢిల్లీ, నవం 8

బ్రిటన్ ఐరోపా ఉమ్మడి మార్కెట్‌లో చేరినా భారత దేశ ప్రయోజనాలకు భంగము చేకూరబోదని బ్రిటిష్ ప్రభుత్వం హామీఇచ్చినదని శ్రీ కె.బి.లాల్ తెలిపారు.

బ్రిటన్ ఇ.సి.ఎమ్. లో చేరనుండటంపై శ్రీలాల్ బ్రిటిష్ ప్రభుత్వ అధికార్లతో సంప్రదించాము. వీరు ఐరోపా ఉమ్మడి మార్కెట్ వ్యవహారాలపై భారత ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి.

ప్రభుత్వవ్యవహారాల్లో కులప్రసక్తికి స్వస్తి

నూతన ఫారాలలో జాతీయత, మతములకు మాత్రమే స్థానం

న్యూఢిల్లీ, నవంబరు 8

ఉద్యోగం, విద్య, న్యాయవిచారణ తదితర విషయాలలో రిజిస్టరులోగాని లేక ఫారాలలోగాని కులము లేక వర్గమును పేర్కొనుటకు స్వస్తి చెప్పబడింది.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి సమాచారాలనందజేసినవి.

పాఠశాలలు, కళాశాలలు, మరియు విశ్వవిద్యాలయాల దరఖాస్తు ఫారాలలోకూడ కులములేకవర్గము పేర్కొనవసరముండదు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ రిజిస్టర్లలోగాని, ఫారాలలోగాని కులము లేక వర్గమును పేర్కొనకూడదని కేంద్రం చేసిన అభ్యర్థనపై రాష్ట్రాలు సమాచారమందజేయుట జరిగింది. అదేరీతి కేంద్ర విద్యా మంత్రిత్వము ఢిల్లీ, అలీగడ్, బనారస్, విశ్వభారతి విశ్వవిద్యాలయాలకు లేఖ వ్రాసింది.

క్రొత్త ఫారాల ప్రకారం జాతీయత, మతము, షెడ్యూల్డు కులము లేక తెగమాత్రమే తెలియజేయాల్సి వుంటుంది. చట్టరీత్యా వున్న బాధ్యతలను నిర్వర్తించుటకు షెడ్యూల్డు కులము, లేకతెగను తెలుసుకొనుట అవసరమైయున్నది

స్టాటిస్టిక్స్ తయారుచేయుటలోను, రికార్డులను నిర్వహించుటలోను మత విషయ సమాచారం సహాయ పడుకుండని దానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించుటకు స్వస్తిచెప్పలేదు. 1961 జనాభా లెక్కల్లో కులము పేర్కొనబడలేదు. షెడ్యూల్డు కులములేక తెగల విషయంలోమాత్రం అట్టి సమాచారం సేకరించబడింది.

...—

సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ స్థాపన కృషి

రష్యన్ నిపుణుల తొలిజట్టు వచ్చే సంవత్సరారంభానికి రాగలదట

హైద్రాబాద్, నవంబర్ 8

రు. 15 కోట్లవ్యయంతో సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీని సనత్‌నగర్‌లో నెలకొల్పుటకు వచ్చే సంవత్సరారంభమున రష్యన్ సాంకేతికనిపుణుల తొలి జట్టు యిచటికివస్తుంది.

ఫ్యాక్టరీ స్థాపన విషయంలో అన్ని పనులుపూర్తి అయి నివేదిక కూడా తయారుచేయబడింది.

ప్రాజెక్టుఅడ్మినిస్ట్రేటర్ శ్రీ కె. వి. శ్రీనివాసన్ యీ విషయాన్ని నిన్న ఇచట విలేఖరులకు తెలియచేశారు, ఈ మధ్య రష్యన్ నిపుణులు నగరానికి వచ్చినప్పుడు నివేదిక తయారుచేయబడిందని ఆయనచెప్పారు.

ప్రాజెక్టు 1964 లో ఉత్పత్తివారంభిస్తుంది. ఆ సమయానికి కావలసిన సిబ్బందికొరకు 100 లేక 150 మంది భారతీయులను రష్యాకంపి శిక్షణయిప్పించబడుతుంది. త్వరలోశిక్షణకై అంపే ఏర్పాట్లు గూడ జరుగుచున్నవి అని ఆయన అన్నారు.

— —

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి యీనెల 12,13,14 తేదీల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, హైద్రాబాద్ జిల్లాల పర్యటన సందర్భంగా పి.సి.సి. అధ్యక్షులు శ్రీ ఎం. పల్లంరాజు కూడా వెంటఉంటారు.

— —

శ్రీవేమన ఆంధ్ర భాషా నిలయము నాంపల్లిలో 9-11-1961 గురువారం సాయంత్రము 6 గం. ల నుండి బహిరంగ సమావేశం జరుగును. అధ్యక్షులు: శ్రీ ఎస్. రామానంద. సంచాలక్, గాంధిస్మారక నిధి. భక్తి గేయములు: శ్రీమతి మల్లాది అన్నపూర్ణమ్మ. గాంధి తత్వము, దాని ఆవశ్యకత: ఉపన్యాసకులు: శ్రీ యస్. బాల సుందరం బి.ఎ.బి ఎడ్. తత్వ ప్రచారక్.

— —

బోటు మునిగి ఇద్దరిమృతి

భాగల్పూర్, నవం 8

గంగానదిలో కాశేశ్వర్ ఆస్థానుకు సమీపంలో బోటు మునగడం వల్ల ఇద్దరు చనిపోయారని సమాచారం అందింది. ఈ పడవలో 12 మంది ఈదుకుంటూ వొడ్డుకు చేరారట.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్

రాఫిల్

ఒక రూపాయి టిక్కెట్టుకొని

ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంట్ ఫండ్

మొదలగు వాటికి విరాళమొసగండి.

రు. 25,000; రు. 10,000; రు. 5,000.

మరియు 185 ఇతర నగదు బహుమతులు.

టిక్కెట్లు లభించు ప్రదేశములు:- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ఉస్మానియా యూనివర్సిటీ మరియు తదితర కళాశాలలు.

1959 గనులలో ప్రమాదాలు

ధన్‌బాద్, నవం 8

మన దేశంలో 1959 లో వివిధ గనులలో జరిగిన ప్రమాదాలలో 288 మంది మరణించారని 4074 మంది తీవ్రంగా గాయపడినారని భారత గనుల పర్యవేక్షణ ఇనస్పెక్టర్ వార్షిక నివేదికలో తెలుపబడింది.

ఈసమీక్షా కాలములో 4327 ప్రమాదాలు గనులలో జరిగినవి, వీనిలో 249 తీవ్రమైనవి.

గ్రామ్ : "ఎగ్జిబిషన్" ఫోన్: 4553

22వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్-(ఆం. ప్ర.)

1962 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

వెయ్యి స్టాల్స్‌కుపైగాగల బహుళార్థసాధక ప్రదర్శనము

80 లక్షల రూపాయలకుపైగా వ్యాపారము గలదు

ఇప్పటినుండే

మీ స్టాల్‌కొరకు ఏర్పాటు చేసుకోండి!

స్టాల్స్‌కొరకు దరఖాస్తులు 30-11-61 వరకు పంపుకోబడును

సంప్రదించండి:

గౌరవ కార్యదర్శి ఎగ్జిబిషన్ సొసైటి, హైద్రాబాద్.

ఋణాలకై 18 పంచాయతుల అభ్యర్థన

హైదరాబాదు, నవం 8

రాష్ట్రంలో మొత్తం 18 పంచాయతులవారు రాష్ట్ర నిధులనుండి రు. 1000 నుండి 20 వేల వరకు ఋణాలుకోరారు. మార్కెట్ షెడ్డు నిర్మాణానికి రబ్బిష్ బండ్లు కొనడానికి పంచాయతి కార్యాలయ భవనాల నిర్మాణాలకు యీ ధనం వినియోగించబడగలదట.

ఆయా పంచాయతులు కోరిన ఋణాలుయివి. నర్సాపూర్ రు. 2,00, పెద్దపాడు రు. 5 వేలు ఆయ్యవారి కోడూరు రు. 7000, కైకారము, రు. 10 వేలు, రాయదుర్గం రు. 10వేలు, తేలప్రోలు రు. 10 వేలు, పసలపూడి రు. 2 వేలు పడిపికొండ- రు. 2వేలు, మద్దికెర రు. 8వేలు, వీరవల్లి రు. 1000, చెరువంజనంబుర్లి రు 5 వేలు, నందికొట్కూరు రు. 15 వేలు, ఇచ్చాపురం రు. 20 వేలు, పమిడి రు. 30 వేలు రాయచోటి రు. 10 వేలు, కొల్లూరు రు. 10 వేలు, కోసూరు రు. 11 వేలు, ఫిరంగిపురం రు. 7000,

యు.పి.ప్రజాసోషలిస్టులు సోషలిస్టుపార్టీలో చేరిక

అలహాబాద్, నవంబర్ 8

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, బస్తీ, దేవురియా, జాన్‌పూర్, ఆజంగఢ్ జిల్లాలకు చెందిన దాదాపు 90 మంది పైబడి ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు తమ పార్టీకి రాజీనామా నిచ్చి సోషలిస్టుపార్టీలో చేరినట్లు మొన్న శ్రీ కిషన్‌లాల్ సక్సేనా (ఎం. పి.) తెలిపారు. వీరుకాక 6 వేల మంది వలంటీర్లు కూడా పి. ఎస్. పి నుండి రాజీనామా చేశారట.

శ్రీ సక్సేనా గత వారములోనే సోషలిస్టుపార్టీలో చేరారు.

ఏథెన్స్ సమీపాన తుఫాను

27 గురి మృతి, 84 గురికి గాయాలు

ఏథెన్స్, నవం 8

ఏథెన్స్‌కు ఆగ్నేయంగా మొన్న ఉదయం తీవ్రమైన తుఫాను గాలివీచి ఆ ప్రాంతంలోను పిరయూస్ రేవులోను చాలానష్టం కలిగింది. 27మంది చనిపోయారు, 84 మంది గాయపడ్డారు. 2 వేలమంది నిరాశ్రయులయ్యారు. సుమారు 300 గృహాలు కూలి పోయాయని అంచనా వేయబడుతున్నది.

మోహన్ సింగ్ తుర్ అరెస్టు

అమృతసర్, నవం 8

ఇక్కడ శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ సభ్యుడు పోలీసులచే కొంత కాలంనుండి వెదకబడిన నేరస్తుడు మోహన్‌సింగ్ నేడు అరెస్టు చేయబడినాడు.

డాక్టర్ లుఖ్మాన్‌గారు నేత్ర పరీక్షకులుగా గొప్ప మానవసేవ చేయుచున్నారు.

శ్రీమతి కమలా దేవి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి (గాంధీభవన్) శ్రీ వి. బి. రాజుగారి సతీమణి ఇట్లు వ్రాయుచున్నారు. గత దినము డాక్టర్ లుఖ్మాన్‌గారు నా నేత్ర పరీక్షచేసి తన కర్మాగారమునుండి ఒక కంటి తోడు ఇచ్చిరి. దానిని వాడుచున్నాను. నేత్రములకు చాల హాయి కూర్చినది. గత సంవత్సరము డాక్టర్ లుఖ్మాన్‌గారు నా భర్తకును ఒక తోడు ఇచ్చిరి దానివల్ల నిరాటంకముగా తన పనులు సక్రమంగా చేసికొనుచున్నారు. డాక్టర్ గారి నేత్ర పరీక్షకు సంబంధించిన సలహాకు నా భర్త గారు రచయితకృతజ్ఞుడనై నేను పరీక్షకు "అకాలప్టిక్యస్" కు పోవువరకు డాక్టర్ గారు చేసిన నేత్ర పరీక్ష చేయుటలో మగ్నులై యుండిరి. ఈనా విరామ సమయంలో వారి ఇద్దరు పిల్లలతో మాట్లాడుట తటస్థించినది. ఇంకా చిన్న వయస్కులైన పుటికిని తెలుగు, ఇంగ్లీషులో మెలకువతో మాట్లాడుచుండిరి. వీరి ఈ నేర్పరితనమువల్ల డాక్టర్ లుఖ్మాన్‌గారి తెలివి ఎటువంటిదో గ్రహించుదును. డాక్టర్ లుఖ్మాన్‌గారు నేత్రపరీక్షా నిపుణులుగా గొప్ప మానవసేవ చేయుచున్నారు. వీరి అభివృద్ధి, ఇతర రాష్ట్రాలకు కూడ విస్తరించునని ఎదురుచూస్తున్నాను.

ఇట్లు

శ్రీమతి వి. బి. రాజు

[illegible]

"కారణము గలిగియును నిష్కారణ కలితంబు లయ్యు జనియించు ధరిత్రీరమణ మూఁడు దెఱఁగులు నారయ నివి యస్థిరంబులై తిరుగఁబడున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్.నెం 35280

9 నవంబర్ 1961

గురువారము

రేడియో సంగీత సమ్మేళనము

—(o)—

ఇటీవల ఢిల్లీనగరములో ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన జాతీయ సమైక్యతా సమావేశము జరిగినపుడు కొందరు ప్రముఖులు జాతీయ సమైక్యతకొరకు ఆకాశవాణి జరుపుచున్న కృషిని ప్రస్తావించి ప్రశంసించినారు. కొంతవరకు యీ అభిప్రాయముతో యేకీభవించవచ్చును; ఆకాశవాణి స్వాతంత్ర్యానంతరము సాధించిన అభివృద్ధిని, విజయాలను నిర్వివాదముగ అంగీకరించి అభినందించ వచ్చును. కాని ఆకాశవాణి నిర్వహణలో అప్పుడప్పుడు జరుగుచున్న లోపాలు కొన్ని పత్రికాముఖమున ఇతరత్రా ప్రజల దృష్టికి తేబడుచున్నవి. ప్రాంతీయ భాషలలో జరుగుచున్న ప్రసారాలను పరిశీలించినపుడు తెలుగు ప్రసారాలు చాలా అసంతృప్తికరముగ ఉంటున్నట్లు పత్రికలలో ప్రకటించబడుచున్న శ్రోతల అభిప్రాయాలవలన తెలియుచున్నది. శ్రోతలు ఆశించుచున్న ఉన్నత ప్రమాణాలను తెలుగు ప్రసారాలు అందుకొనలేకపోతున్నవనే అభిప్రాయము ప్రబలముగా నున్నది. ఆకాశవాణి అధికారులు, ప్రయోక్తలు, కళాకారులు శ్రోతల అభిప్రాయాలకు, అభిరుచులకు తగిన ప్రాధాన్యత నిచ్చినచో కార్యక్రమాలు ఉత్తమముగా రూపొందగలవని భావించవచ్చును.

గడచిన కొన్ని సంవత్సరములనుండి సన్నగిల్లుచున్న శాస్త్రీయ సంగీతమును తిరిగి ప్రోత్సహించి ఆదరించుచున్న గౌరవమును ఆ కాశవాణి సంపాదించుకొన్నది. గడచిన ఎనిమిది సంవత్సరముల నుండి ఆకాశవాణి కేంద్రాలచే సంగీత సమ్మేళనాలు నిర్వహించబడుచున్నవి. శాస్త్రీయ సంగీతమును పునరుద్ధరించి, సంగీత సాంప్రదాయములను పరిరక్షించి సంగీతజ్ఞులకు ఆదర గౌరవాలను కలిగించు ఉద్దేశ్యముతో ప్రారంభమైన సంగీత సమ్మేళనాలు గడచిన ఎనిమిది సంవత్సరముల స్వల్పవ్యవధిలోనే సంగీతాభిరుచిగల ప్రజలలో తగిన స్థానమును సంపాదించుకొన్నవి. సంగీత సమ్మేళనాలను నిర్వహించు పద్ధతిలో కొన్ని మార్పులు జరిగినప్పటికిని ఉద్దేశ్యమునకు మాత్రము భంగము కలుగలేదు. సంగీత సమ్మేళనములవలన వివిధ రంగములకు చెందిన సంగీతజ్ఞులు ఒక వేదికపై కివచ్చుటకు అవకాశములు యేర్పడుచున్నవి. సుప్రసిద్ధులు వయోవృద్ధులు అయిన సంగీత విద్వాంసుల సంగీత ప్రకర్షను యువకులు గ్రహించుటకు సంగీత సమ్మేళనాలు దోహదము చేయుచున్నవని చెప్పవచ్చును. ఈ సంగీతసమ్మేళనముల సందర్భమున కర్ణాటక సంగీత కచేరీలు ఉత్తరభారతములోని ఆకాశవాణి కేంద్రముల నుండి హిందుస్థానీ సంగీతము దక్షిణ భారతములోని ఆకాశవాణి కేంద్రములనుండి ప్రసారము చేయబడుట గమనించదగిన విశేషము; మిక్కిలిగా ప్రోత్సహించదగిన విషయము.

ప్రతి సంవత్సరము జరుపబడుతున్న యీ ఆకాశవాణి సంగీత సమ్మేళనాలు శాస్త్రీయ సంగీతముయొక్క ఉన్నత ప్రమాణాలను, సాంప్రదాయములను కాపాడి జనసామాన్యములో సంగీతాభిలాషను పెంపొందించుటకు మిక్కిలిగాఉపకరించుచున్నవని చెప్పవచ్చును. ఈ సమ్మేళనములో యేర్పాటు చేయబడుతున్న కార్యక్రమాలు ఉరుకులు, పరుగులతో ముగించబడుచున్నవని ఒక విమర్శచేయబడుచున్నది. ఆకాశవాణి అధికారులు, కార్యక్రమ నిర్వాహకులు యెన్ని కార్యక్రమాలు యేర్పాటు చేయుచున్నామను విషయముమీద కాకుండా యేర్పాటుచేయు కార్యక్రమాలను చక్కగా నిర్వహించుటపై దృష్టిని కేంద్రీకరించవలసియుండును. ఈ దృష్టితో నిర్వహించినపుడే సంగీత సమ్మేళనము యొక్క ఆశయము సఫలము కాగలదు. ఆకాశవాణివారు యీ విషయములను గమనించి కార్యక్రమములను నిర్వహించగలరని ఆశించుచున్నాము.

డా. అడినోవర్

పశ్చిమజర్మనీ ఛాన్సలర్‌గా తిరిగి ఎన్నిక

బాన్, నవంబరు 8

పశ్చిమ జర్మనీ పార్లమెంటు నిన్న నాల్గవ సారిగా పశ్చిమజర్మనీ ఛాన్సలర్ పదవికి డా. కోనార్డు అడినోవరును ఎన్నుకొన్నది. డా. అడినోవర్ తిరిగి యీ సారి ఎన్నికైనప్పుడు అనుకూలముగా 259ఓట్లు, ప్రతికూలముగా 205 ఓట్లు వచ్చాయి. 26 గురు ఓటు చేయలేదు.

ఆదౌలా ప్రభుత్వానికి కివురాష్ట్రం నుండి బెదరింపులు

లియోపాల్డువిల్లి, నవంబర్ 8

ఆదౌలా నాయకత్వములో పని చేస్తున్న కాంగో కేంద్ర ప్రభుత్వానికి మరోప్రమాదం వచ్చిపడింది. కటాంగా స్వాతంత్ర్యాన్ని అంతమొందింపక పోతే కివు రాష్ట్రంగూడా స్వాతంత్ర్యాన్ని ప్రకటింపగలనని బెదరిస్తున్నది. కివురాష్ట్రంనుండి పలువురు డిప్యూటీలు ఇక్కడికివచ్చి కటాంగా స్వాతంత్ర్య వాంఛను ప్రధాని ఆదౌలాకు వివరించారు.

తేజ్‌పూర్‌కు భూకంపపు తాకిడి

తేజ్‌పూర్, నవంబర్ 8

పన్నెండుగంటలలోగా మొన్న తేజ్‌పూర్ రెండు మార్లు భూకంపపు తాకిడికి గురైంది. నేటి తెల్లవారుజాము 2 గంటలకు ఒక మారు మధ్యాహ్నం 2 గంటకుమరొకమారు కొన్ని సెకండ్లు భూమి అదరినట్లు చప్పుళయింది. ఐతే ఎట్టి ఆస్తి ప్రాణ నష్టాలు కలుగలేదు.

గౌహాతిలో జరిగిన అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీ కె. జనార్దనరావు (హైదరాబాదు) ఎన్నుకోబడ్డారు ఆయన కార్యవర్గ సభ్యుడుగా కూడా తీసుకోబడ్డారు.

అణ్వస్త్ర ప్రయోగాల పైతిరిగిమార్టోరియం

ప్రధాన రాజ్యాలు వ్యతిరేకించినప్పటికీ ఇండియా తీర్మానానికి సమితి ఆమోదం

న్యూయార్క్, నవంబర్ 8

అన్ని అణ్వస్త్ర రాజ్యాలూ వ్యతిరేకించినప్పటికీ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అణ్వస్త్ర ప్రయోగాలపై తిరిగి మారటోరియం విధింపబడాలని తీర్మానించబడింది. ఇండియా మరో 5 రాజ్యాలూ కలిసి ప్రతిపాదించిన ఈతీర్మానానికి అనుకూలంగా 71 ఓట్లు, ప్రతికూలముగా 21 ఓట్లు వచ్చాయి.

ప్రధానమైన ఈ తీర్మానంపై ఓటు చేయకుండా 8 రాజ్యాలు ఉండిపోయాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యాలు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి.

తీర్మానాన్ని ప్రధాన రాజకీయ సంఘంలో ప్రతిపాదించిన దేశాలు: ఇండియా, ఇథోపియా, ఘానా, నేపాల్: ఐక్యఅరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలు. అంతర్జాతీయ తనఖీ ఏర్పాట్ల క్రింద అణ్వస్త్ర రాజ్యాలు ఒక ఒప్పందానికి వచ్చి అణ్వస్త్ర ప్రయోగాలన్ని నిలిపివేయాలని త్వరలో ఒప్పందాలు కుదిరేందుకు ప్రయత్నాలు కావించాలని కూడా యీ తీర్మానంలో విజ్ఞప్తి కావించబడింది.

రాజకీయ సంఘం తీర్మానం

దీనితోపాటు ప్రధాన రాజకీయ సంఘంలో అణ్వస్త్ర నిషేధపు ఒప్పందానికై ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాలు తిరిగి కృషిచేయాలని కోరుతూ అమెరికా బ్రిటన్లు ప్రతిపాదించిన తీర్మానం కూడా ఆమోదించబడింది. సాధారణ రాయుధీకరణకు మినహా వేరే అణ్వస్త్ర నిషేధానికై మరోచర్చలు సాగించరాదని రష్యా నిరాకరించినప్పటికీ తీర్మానం ఆమోదింపబడింది. కానామోదించిన ఈతీర్మానాన్ని సాధ్యమైనంతత్వరలో చేపట్టి ఆమోదించాల్సిందిగా కూడా ప్రధాన రాజకీయ సంఘం ఐక్యరాజ్య సమితిని కోరింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 67 ఓట్లు, ప్రతికూలంగా 11 ఓట్లు రాగా 16 రాజ్యాలు ఓటు చేయలేదు.

పోర్చుగల్‌పై ఆంక్షలకు అభ్యర్థన

పోర్చుగల్ ప్రభుత్వం తన వలస ప్రాంతాల్ని గురించిన సమాచారాన్ని ఐక్యరాజ్య సమితికి అందజేయకుండా ఇప్పటివలెనే కాలహరణం చేస్తుండే పక్షంలో పోర్చుగల్‌పై ఆంక్షలు విధించాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘములో నిన్న ఉక్రెయిన్, క్యూబాలు కోరాయి.

అంగోలాలో గత మార్చి పోరాటాల్లో 50వేలమంది పోర్చుగీసువారిచే హతమార్చబడ్డారని ఉక్రెయిన్ ప్రతినిధి వెల్లడించాడు. ట్రాన్స్‌పాల్‌లోని గనులలో కార్మికులుగా పని చేయడానికై పోర్చుగల్ ప్రభుత్వం అంగోలా ప్రజల్ని చాలమందిని ఒక్కొక్కర్ని 5,25 డాలర్లకు అమ్మివేసిందని కూడా అతడు తెలిపాడు.

అనేక వలసలలోను ముఖ్యంగా పోర్చుగీసు వలసలలోను 1952 డిసెంబరు 31 లోగా వలసపాలన అంతరించాలని డిమాండుచేస్తూ సంస్థ ఒక తీర్మానం తేనున్నట్లు తెలుస్తున్నది.

టాంగన్యీకాకు స్వాతంత్ర్యం

బ్రిటిష్ పరిపాలనలోఉన్న టాంగన్యీకాకు ఈ యేడాది డిసెంబరు 9 వ తేదీన స్వాతంత్ర్యం ప్రసాదించబడాలని ఆతేదీలో సమితి ధర్మకర్తృత్వం అంతం కావాలనీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో మొన్న తీర్మానించబడింది. స్వాతంత్ర్యము పొందిన వెంటనే టాంగన్యీకాకు సమితి సభ్యత్వం యివ్వాలని కూడా ఆ తీర్మానంలో పేర్కొనబడింది. సమితి ధర్మకర్తృత్వ సంఘం యిట్టి తీర్మానాన్ని యీవరకే ఆమోదించి ఉంది.

రాష్ట్ర సాంకేతిక శిక్షణ సంస్థల సభలు

విజయవాడలో 11, 12తేదీలలో

హైదరాబాద్, నవం 8

ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ (కమర్షియల్) ఇన్‌స్టిట్యూట్ల ద్వితీయ మహాసభలు యీనెల 11, 12 తేదీలలో విజయవాడలో కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ రాం కె. వేపా అధ్యక్షతన జరుగుతాయి. రాష్ట్ర శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు సభలను ప్రారంభిస్తారు. శాసన పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ బి. యస్. రాజు, వెంపటి పురుషోత్తం, ఎం. ఎల్. సి. శ్రీ వి. రామారావు ప్రభృతులు సభలకు హాజరవుతారని తెలుస్తున్నది. సభల సందర్భంలో టైప్ రైటర్లుడూప్లికేటర్లు మొదలయినవాటి ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటుచేయబడుతుంది.

భారత పురావస్తు శాఖ శతాబ్ద్యుత్సవాలు

ఆసియా దేశాల పురావస్తు శాస్త్రవేత్తల మహాసభ

న్యూఢిల్లీ, నవంబరు 8

భారత పురావస్తుశాఖ శతాబ్ద్యుత్సవాలు యీ సంవత్సరం డిసెంబరులో 14వ తేదీ నుంచి 21వ తేదీవరకూ దేశవ్యాప్తంగా జరుగుతాయి. యీ సందర్భముగా ఆసియా పురావస్తు సంపద అంతర్జాతీయమహాసభ కూడా జరుగుతుంది. ఈ మహాసభకు భారత దేశంనుంచి విదేశాలనుంచి సుమారు 250 మంది ప్రతినిధులు హాజరవుతారు.

ఈ ఉత్సవాల సందర్భంగా, దేశంలోని పురావస్తు స్మారక చిహ్నాలను ప్రదర్శించడానికి ప్రవేశ రుసుము వుండదు.

ఈ శతాబ్ద్యుత్సవాలనూ, ఆసియా పురావస్తు శాస్త్రవేత్తల మహాసభనూ ప్రధానమంత్రి డిసెంబరు 14వ తేదీన ఉదయం లాంఛనంగా ప్రారంభిస్తారు. ఆ తరువాత మధ్యాహ్నం కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ శతాబ్ద్యుత్సవాలప్రదర్శనను ప్రారంభిస్తారు.

ఆసియా పురావస్తు సంపద అంతర్జాతీయ మహాసభ డిసెంబరు 15నుంచి ఆరురోజులపాటు జరుగుతుంది. ఆసియా, ఐరోపా, అమెరికాలనుంచి సుప్రసిద్ధ పురావస్తు శాస్త్రవేత్తలు దాదాపు 150 మంది భారత ప్రతినిధులూ యీ మహాసభకు హాజరవుతారు. దాదాపు 25 ఆసియా దేశాలనుంచి అధికార ప్రతినిధులను ఆహ్వానించారు.

ఈ మహాసభలో ఆసియా పురావస్తు సంపదను గురించి పలువురు ప్రతినిధులు వ్యాసాలు చదువుతారు.

శతాబ్ద్యుత్సవ సందర్భంగా కేంద్ర తంతి, తపాలాశాఖ ప్రత్యేక తపాలా బిళ్లలను జారీ చేస్తుంది. "నూరేళ్ళ భారత పురావస్తుశాఖ" అనే పేరిట తీసిన ఒక ఫిల్ము కేంద్ర సమాచార రేడియోమంత్రిత్వశాఖకు చెందిన ఫిల్ము శాఖ విడుదలచేస్తుంది.

ఈక్వెడార్‌లో విఫల విప్లవం

క్విటో, నవం 8

ఈక్వెడార్ ఉపాధ్యక్షుడుకార్లోస్ జులియో అరోసెమెనామాన్ రాయ్‌తో పాటు ఈక్వెడార్ పార్లమెంటులోని 9మంది ప్రతిపక్షసభ్యులు రవ తేదీ రాత్రి ఖైదుచేయబడ్డారు. గ్వయాక్విల్‌లో 5వతేదీన కొట్లాటలు సంభవించి 11 మంది చనిపోయారు. మరో 14గురుగాయపడ్డారు. ఈ సంఘటనల అనంతరం అరెస్టులు జరిగాయి.

ఈక్వెడార్‌లో ఒక సైనికదళం ప్రెసిడెంట్ జోస్ మెరియా వెలాస్కో ఇబార్రా ప్రభుత్వంపై తిరుగుబాటు లేవదీసి విఫలమయ్యాడు.

యుథాంట్‌కు సహాయ కార్యదర్శిగా శ్రీ నరసింహన్

న్యూయార్కు, నవం 8

ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి యుథాంట్ తన కార్యవర్గ ముఖ్యసభ్యుడుగా భారతదేశ ప్రతినిధి శ్రీ సి. వి. నరసింహన్‌ను ఏర్పాటు చేస్తూ ఒక ప్రకటన చేశారు. కాగా హామ్మర్‌స్కోల్డు కొన్ని నెలలక్రితం నియమించిన పదవిలో శ్రీ నరసింహన్ కొనసాగగలడు.

రష్యా, అమెరికా ప్రతిపాదనల్ని నియమించుతూ యుథాంట్ యీ వరకే ప్రకటించిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఐర్మా ప్రధాని పాక్ పర్యటన వాయిదా

లాహోర్, నవంబర్ 8

అనివార్య కారణాలవల్ల ఐర్మా ప్రధాని యును తమ పాకిస్థాన్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. వీరు పాకిస్థాన్ పర్యటన రేపు ప్రారంభం కావలసి ఉంది.

లోకసభ శీతకాల సమావేశం

20 కొత్త బిల్లులు ప్రతిపాదింపబడే అవకాశం

న్యూఢిల్లీ, నవం 8

నవంబర్ 20 నుండి ప్రారంభంకాగల లోకసభ శీతకాల సమావేశంలో ఇరువది అధికార బిల్లులు ప్రవేశపెట్టబడగలవు. నవంబర్ 27 నుండి రాజ్యసభ సమావేశ మవుతుంది. ఈ రెండు ఇరువది రోజులు సమావేశ మవుతాయి.

కాకాలిక బడ్జెట్ ఆమోదానికై ఇప్పటి లోకసభ తుది సారిగా మార్చిలో సమావేశమవుతుంది. క్రొత్త లోకసభ సమావేశం మే రెండవవారంలో జరుగుతుంది.

భద్రతా సంఘంలో కాశ్మీర్ సమస్య

తనకేమీ తెలియదని కాశ్మీర్ వ్యవహారాల పాక్ మంత్రి ప్రకటన

లాహోర్, నవం 8

కాశ్మీర్ సమస్యను భద్రతాసంఘంలో చర్చకు తెచ్చే ప్రయత్నం పాకిస్తాన్ ప్రభుత్వం కావిస్తున్నట్లు తనకేమీ తెలియదని పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాల మంత్రి అక్తర్ హుసేన్ ప్రకటించాడు.

ఇటీవలగా కాశ్మీర్ వ్యవహారాల శాఖ సంయుక్తకార్యదర్శి ఎ. కె. ఖాన్ కాశ్మీర్ సమస్య భద్రతాసంఘంలో చర్చకు తేబడగలదని రావల్పిండిలో ప్రకటించి ఉన్న విషయం పాఠకులకు తెలిసినదే.

శాసనసభ సమావేశాలు డిసెంబరు ఒకటికి వాయిదా

స్వతంత్రపార్టీ అభ్యర్థనపై మంత్రిమండలి నిర్ణయం

హైదరాబాద్, నవం 8

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు నవంబర్ 23నశాక డిసెంబర్ 1నప్రారంభం కావాలని నేడు రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించబడింది.

ఆగ్రాలో నవంబరు 24 నుండి స్వతంత్ర పార్టీ సమ్మేళనాలు జరుగనున్నందున అసెంబ్లీ సమావేశాలు అడ్డంకిగా ఉండరాదంటూ స్వతంత్ర పార్టీవారు కోరినఫలితంగా యీ వాయిదా నిర్ణయం జరిగింది.

రాష్ట్ర శాసన మండలి కూడా నవంబర్ 29న శాక డిసెంబర్ 6న సమావేశమవుతుంది.

సీతారామరాజు సోదరునికి రాష్ట్రభృతి

నెలకు రు. 80ఇవ్వడానికి ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవంబర్ 8

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు యావజ్జీవితం నెలకు రు. 80 చొప్పున పెన్షన్ మంజూరుచేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సత్యనారాయణరాజు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారు. వీరు మన్యం వీరుడు శ్రీ అల్లూరిసీతారామరాజుసోదరుడు సత్యనారాయణరాజు. వీరు స్వాతంత్ర్య పోరాటం దినాల్లో జాతికి, రాష్ట్రానికి కావించిన సేవకు గుర్తింపుగా ఈ పెన్షన్ మంజూరు చేయబడింది.

శ్రీ సీతారామరాజు సోదరుల్లో బ్రతికిఉన్నది యీ సత్యనారాయణరాజు ఒక్కరే.

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికలు

హైదరాబాదు, నవంబరు 8

21 స్థానాలుగల ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు 21 మంది గత శుక్రవారం యెన్నుకో బడినారు.

శ్రీయుతులు కె. మాధవరెడ్డి, కె. రాంచందర్ రావు, వి. వి. కృష్ణమూర్తి, రాంకిషన్ రావు నింబాల్కర్, పోల్సెట్టి రాంచందర్ రావు, పి. సి. రెడ్డి, ఆర్. వి. రామారావు, మాలకొండారెడ్డి, రమేష్ చంద్ర, వై. జి. కృష్ణమూర్తి, శివకుమార్ శాస్త్రి, సి. కె. శేషు, శివరామశాస్త్రి గోగినేని రాధాకృష్ణ, హామీద్ అలీ ఉస్మాని, ఎమ్ ఎస్. ఎస్. రాఘవన్, ఎస్ వి. ఎల్. నరసింహారావు, అల్లాడి కుప్పుస్వామి, బాల పరమేశ్వర్ రావు, శ్రీమతి సీతామహాలక్ష్మాయమ్మ మొన్నటిఎన్నికల్లో నెగ్గినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించాడు. అడ్వకేట్ జనరల్ శ్రీ డి. వి. నరసరాజు ఎక్స్ ఆఫీషియోసభ్యుడుగా ఉంటారు.

బార్ కౌన్సిల్ అధ్యక్ష, ఉపాధ్యక్షపదవులకు, అఖిల భారత బార్ కౌన్సిల్ ప్రతినిధ్యస్థానానికిత్వరలో యెన్నికలు జరుపబడును. ఈ విషయమై ఇంకా తేదీ నిర్ణయంకాలేదు.

వరంగల్ మెడికల్ కాలేజీ వ్యవహారాలు

అధ్యాపకుల్లో, విద్యార్థుల్లో చీలికలు; పరిపాలనలో మందకొడితనం

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్లు, నవంబర్ 8

వరంగల్లు మెడికల్ కాలేజి ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశము గత బుధవారము ఎడ్యుకేషన్ సొసైటీ కమిటీ అధ్యక్షులు శ్రీ మొహసిన్‌బిన్ షబ్బీరు అధ్యక్షతన జిల్లాకలెక్టరు కార్యాలయములో జరిగింది. ఈ సమావేశములో వివిధ విషయాలపైన చర్చలు జరిపిన అనంతరము ముఖ్యమైన తీర్మానములు చేయబడినవి.

కాలేజి సక్రమముగా నడుపుటకు గాను కేంద్రప్రభుత్వము రు. 15 లక్షలను గ్రాంటు రూపముగా మంజూరు ఇవ్వాలని అభ్యర్థిస్తూ తీర్మానించబడింది.

రాష్ట్రప్రభుత్వము వరంగల్లు మెడికల్ కళాశాల నిర్వహణకుగాను రు. 30 లక్షలను గ్రాంటు రూపముగా ఇవ్వాలనికూడా తీర్మానించబడింది.

మూడవ తీర్మానము మెడికల్ కాలేజి అధ్యాపకులకు గృహముల నిర్మాణమునకు, గర్ల్స్ హాస్టల్ నిర్మాణమునకుగాను వరుసగా రు 6 లక్షలు రు. 3 లక్షలు మంజూరి చేయబడింది. ఆడిటోరియం, మార్చురీ మొదలగువాటి గృహాల నిర్మాణమునకు సుమారు నాలుగు లక్షల రూపాయలను మంజూరుచేస్తూకూడా యీ సమావేశము తీర్మానించింది.

ఈ చలికాలము సెలవులలో కళాశాలను వడ్డేపల్లి పింగిళివారి భవనములనుండి కొత్తగా నాలుగు లక్షల రూపాయల వ్యయముతో శాశ్వతికముగా నిర్మించిన పెద్దలోకి కాలేజి మార్చబడింది. ఈశాశ్వతిక పెద్దులో విద్యుచ్ఛక్తి, నీరు, రోడ్డు-రవాణా సౌకర్యాలు ఏమాత్రము లేవు. మా విలేఖరి మెడికల్ కాలేజి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కాలేజి ప్రిన్సిపాల్ అయిన డా. టి. లక్ష్మీనారాయణతో జరిపిన ఇంటర్వ్యూలోవారు విద్యుచ్ఛక్తి, నీరు, రవాణా సౌకర్యాలు తొందరలో రాగలవని అభిప్రాయ పడినారు. ఇందుకై తాము తగిన చర్యలు గైకొంటున్నామని కూడా తెలిపినారు.

వరంగల్లు మెడికల్ కాలేజి నిర్మాణము జరిగి మూడు సంవత్సరముల కాలమైంది. ఈకాలేజి నిర్మాణమునకు తెలంగాణపు ప్రజలు దరిదాపు 12 లక్షల రూపాయల విరాళముల నిచ్చినారు. ఉదారులైన పింగిళి కుటుంబంవారు లక్షల రూపాయల విలువచేసే భవనములను కాలేజి స్థాపన కొసంగారు. దీని ప్రారంభమునకు కృషి చేసినవారిలో శ్రీయుతులు డాక్టరు టి. యస్. మూర్తి, డాక్టరు అబుల్ కలాం సిద్దీకి, జిల్లాకలెక్టరు షబ్బీరు అదిల్ బేగ్ ఉన్నారు. అప్పటి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజరావుకూడా చాలా కృషి చేసినారనే చెప్పవచ్చును. అయితే గత సంవత్సరంనరకాలమునుండి ఈకాలేజి కార్యక్రమాలలో చాలా మందకొడితనము, పాక్షిక దృష్టి ప్రబలి పోయినవి. తత్కారణముగా పాలకవర్గంలో అధ్యాపకులలో విద్యార్థులలో అనైక్యత, నిరుత్సాహము మొదలగునవి ప్రబలి పోయినవి.

ఉదాహరణకు గత నెల మొదటి వారములో మెడికల్ కాలేజి విద్యార్థులలో రెండువర్గాలు ఏర్పడినకారణమున విద్యార్థిసంఘం ఎన్నికలు రద్దు చేయబడినవని ప్రిన్సిపాలు తెలిపినారు. ఈ ఇరువర్గాలవారు క్రమశిక్షణకు వ్యతిరేకముగా ప్రవర్తించేవరకు వచ్చిన కారణముగా విద్యార్థి సంఘమును రద్దుగావించటంకూడా జరిగిందట.

ఉపాధ్యాయ బృందములోకూడా రెండు వర్గాలు ఉన్నట్లు తెలుపబడుతూంది. ఉపాధ్యాయులలో రెండు వర్గాలు ఉన్న కారణముగా శోధన సరిగా నడవటములేదని తెలుపబడుతున్నది.

ఈసంవత్సరము పి పి సి. క్లాసులో చేర్చుకొనటములో మెరిటుపైకాక రిజర్వేషన్‌లపైన చేర్చుకొనబడినట్లు తెలుపబడుతూంది. ఈ విషయములో మంత్రులు - ఎం. ఎల్. ఏ లు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు తమప్రభావమును ప్రిన్సిపాల్‌పైన సెలక్షన్ కమిటీపైన కాగా చేశారని విశ్వసనీయముగా తెలుపబడుతున్నది.

ఒక విద్యార్థిని మూడుసార్లు పి.పి.సి. పరీక్షలోని ఒక సబ్జక్టును తప్పినా తిరిగి ఆమెను మొదట సంవత్సరము మెడికల్ క్లాసులో చేర్చుకొనుటకు యూనివర్సిటీ రూల్సును కూడా మార్చుటకు జరిగిందట. అరూల్సు న్యాయసమ్మతముకాదని ప్రిన్సిపాలు తెలిపినారు. అయినా తాను యూనివర్సిటీ జడ్జిను పిలిచానని కూడా అన్నారు.

హాస్టళ్ళ సౌకర్యము లేనందువలన పింగిళివారి భవనము (రెండవది) అద్దెకు తీసుకొని తిరిగి అది 8 వేల రూపాయల మరమ్మతుతో ఒక సంవత్సరము కిరాయతోసహా వారికి ఇవ్వబడింది. దీనివలన కాలేజికి 8 వేల రూపాయల నష్టము జరిగింది. ఇటులనే దరిదాపు పదిహేను లక్షల వ్యయంతో పక్కా భవనములు నిర్మాణము అయితుండగా శాశ్వతికముగా రు. 4 లక్షలతాత్కాలిక భవనాలు నిర్మించటమువల్లకూడా కొంతనష్టమని అనుభవజ్ఞులంటున్నారు ఈ విషయము లో కాలేజి కమిటీ కార్యదర్శి మా విలేఖరితో మాట్లాడుతూ ఈ తాత్

హైదరాబాద్ పిలుపు

సంప్రదించండి

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు తెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-30గం॥) 11 తేది ఉ॥ 7-30 నుండి 12-20, సా॥ 4-0 నుండి 6-0 గం॥ జాన్ మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 8840)

పై సమయముల గమనించి వారి సంప్రదింపుందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్యవాచస్పతి



NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

మేలైన ఫలసాయం పొందుటకు నిరంతరం నీరు అందించే మేటి సాధనం.

కిర్లోస్కర్

ఎలెక్ట్రిక్ పంపు సెట్లు



నుండి 10 హార్సు పవరు వరకు బోర్లకు ఎక్స్‌క్లూజివ్ మోటార్లతో

మీరు చేసే పైరు ఏదైనా సరే-చెరకు, పసుపు లేక గోధుమ ఏదైనా సరే నీటి సరియైన నీటి సరఫరా అవసరం. అయితే అందుకు మీరు చింతపడ నక్కరలేదు. ఈ పనిని కిర్లోస్కరు పంపింగ్ సెట్లు చక్కగా నిర్వహిస్తాయి. కిర్లోస్కర్ పంపు సెట్లు శాస్త్రీయ పద్ధతిపై నిర్మించినవి, గట్టివి, అందుకని అవి ఏళ్లతరబడి ఎట్టి ఇబ్బందులూ పెట్టకుండా పనిచేస్తాయి. ప్రదర్శనము పరకం కిందరూపా యివిలభిస్తాయి. సరియైన పంపు ఎన్నికకు కావలసిన సాంకేతిక సలహా దచితం. వివరాలకొరకు మీకు దగ్గరలోవున్న మా ఆథరైజ్డ్ డీలరుకానీ మాకానీ వ్రాయండి

కిర్లోస్కర్ బ్రదర్స్ లి. కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి

STUSA KTL1/

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
888/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం-ప్ర)
STUSA KTL1/61.

టెండర్ నోటీసు

నెం. AAS/SI/117.

మా మామూలు నిబంధనలు షరతులప్రకారం షక్కర్‌నగర్‌లోని మా ఫ్యాక్టరీకి సప్లయిచేయుటకు కనీసము 7.5 o/o ఆర్గనిక్ నైట్రోజన్ కలిగినట్టి వేరుశనగ చెక్క 980 మెట్రిక్ టన్నుల సప్లయికి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండరు చేసే మొత్తమునకు టన్నుకు రు. 5/- చొప్పున డిపాజిట్ చెల్లించవలెను. టెండరు చేయవలసిన కనీసమొత్తము 500 టన్నులు ఆర్డరు పొందిన మొత్తము అనుమతి పొందిన తేదీ నుండి ఒక మాసములోపున సప్లయి చేయవలెను. ఏకారణము చూపక ఏ టెండరయిన అంగీకరించుట లేక నిరాకరించుటకు మేము హక్కు గలిగియున్నాము. అనుకూలమైన రేటు పేర్కొనని టెండరుదార్లతో సంప్రదింపులు జరుపుటకు కూడా హక్కు గలదు. టెండర్లు దిగువ వారికి 17-11-61 సా॥ 8-0 గం॥ వరకు అందజేయవలెను. టెండరు నిబంధనలు షరతులను మా అకౌంట్ డిపార్టుమెంట్ క్యాష్ సెక్షన్ నుండి కాపీకి రు. 1/- చెల్లించి పొందవచ్చును.

సేల్స్ & పర్చేజ్ ఆఫీసర్,
ఫతేమైదాన్ రోడ్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.
హైదరాబాద్-(ఆం.ప్ర.)

నేటి రాత్రి నేటి రాత్రి

శానుఫిలిమ్స్ సమర్పించు:
ఎ. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్

* జేబుదొంగ *

(తెలుగు)

తా: ఎమ్. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, తంగవేలు.
నంబియార్, నాగయ్య, ఎం. ఎస్. రాజం.
దర్శకత్వం: భీమ్‌సింగ్,

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30 గం॥

మరియు మార్కండేయ- వరంగల్

—ఈస్టుఇండియా విడుదల.

హైద్రాబాదు-ఎ

శుక్రవారం నవంబరు10

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని: రవీంద్రసంగీత్, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము 7-30 సి. హెచ్ సీతాంబరాచారి 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలకు 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (హిందీ) 1-30 శంకరరావు: సితార్ 1-50 తె వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 (ఉ-వా,) 2-20 హైదరాబాదుబివలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్ దూ), 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (హిందీ) 7-30 రేడియో సంగీత సమ్మేళనము టి. బృంద, టి. ముక్త 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రేడియో సంగీత సమ్మేళనము, హిందూస్థానీ సంగీత కచేరీ, బసవరాజ్ రాజగురు మహ్మద్ ఇస్మాయిల్: సారంగి షేక్ దావూద్: తబ్లా (ఆహూతులసమక్షంలో) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45ప్రసార సమాప్తి.

8.00 హైదరాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎ వలె, 12-10 ఎస్.ఎల్.ఎన్.శాస్త్రి: వయొలిన్ 12-30 హైద్రాబాదు ఎ వలె 1-00 ఎ. కె.సి. నటరాజన్: క్లారినెట్ 1-30 హైదరాబాద్ ఎ వలె 2.00 సి.హెచ్. పి తాంబరాచారి 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదుఎవలె, 9-00 ఆం.వా, 9-15 నృత్య సంగీతం (విజయవాడనుండికిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30) వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-3 శుభోదయం, 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార తరంగిణి 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము 7-30 హైదరాబాద్ వలె 8-00 ఆం.వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము: ఎమ్. వి. రమణమూర్తి, వి. లక్ష్మి 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 కదంబం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తిరువతి నారాయణస్వామి కృతులు: డి. కె. పట్టమ్మాళ్, కె. జయలోవై వి. దక్షిణామూర్తి: వయొలిన్ పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం, టి.ఎన్. బాలప్ప: డోలక్ 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో సంగీతసమ్మేళనము 9-00ఆం.వా, 9-15 నృత్యసంగీతము 9-30 (ఢిల్లీనుండి కిలే) 9.45 రేడియోసంగీతసమ్మేళనము(హైద్రాబాద్‌నుండి కిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

లేఖావళి

నెహ్రూనగర్‌లో సేంది దుకాణం

ఆర్యా!

సికింద్రాబాద్ మారేడుపల్లి నెహ్రూనగర్‌లో మునిసిపల్ ఇండ్లకు పక్క సేంది దుకాణము ఉండుటవలన అచటి కాలనీవాసులకు ఎట్టి దుష్పరిణామాలను కలిగిస్తుందో ఊహించుట శక్యముకాదు. పెద్దలు త్రాగుటయే కాక, వారి త్రాగుడు అలవాట్లు కొట్లాటలు అచట నివసిస్తున్న వారికి మిక్కిలి హానికరముగనున్నవి. ముఖ్యముగ పిల్లలపై ఎట్టి ప్రభావము చూపుచున్నదో వార్డు కార్పొరేషన్ సభ్యులు, ఆనియోజక వర్గము ఎం.ఎల్.ఎ, ఎం. పి. మేయర్ మొదలగువారు ఎట్లుచూస్తూ ఊరుకున్నారో తెలియుటలేదు. నెహ్రూనగర్‌లో ప్రఖ్యాతి వహించిన మహనీయులయిన యోగి శ్రీ ఆంజనేయస్వామి దర్శనమునకు వచ్చువారు సేందిదుకాణము మధ్యగ పోవలసి ఉండడము ప్రజలను నిశ్చేష్టులను చేస్తున్నది. నెహ్రూ జన్మదిన సందర్భంలో జాతీయ సమైక్యతా పరిషత్ వారి తరపున వా అభ్యర్థన ఏమనగా ఆ దుకాణము ఆరోజులోపుగ తొలగించి మహాత్మాగాంధి ఆశయములకు అనుగుణముగా కాలనీ అభివృద్ధి చేయగలరని ఆశించుచున్నాను. ఇట్లు

కె. వెంకటాచలం
అడ్వొకేటు
హైద్రాబాదు | 6-11-61

ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

కోరుట్ల, నవంబరు 8

కోరుట్లలో సర్వసభ్యఉపాధ్యాయ సమావేశములో 1961-62 సంవత్సరమునకు ఎన్నికలు జరిగి క్రొత్తకార్యవర్గము శ్రీజాన్ నర్సయ్య అధ్యక్షతన ఎన్నుకొనబడెను. అధ్యక్షులు బి. రామచంద్రము, (స.ఉ. జిల్లా పరిషదున్నత పాఠశాల కోరట్ల), ఉపాధ్యక్షులు కె. రఘుపతిరావు (ఇ.ఉ. కోరట్ల), కార్యదర్శి పి కైలాస్ (ప్ర.ఉ. ప్రాథమిక పాఠశాల), సహాయ కార్యదర్శి వి. లక్ష్మీనారాయణ (స్త్రీ.ఉ. జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల, మేడిపల్లి), కోశాధికారి పి. హెచ్. భీమయ్య (స.ఉ ప్రాథమిక పాఠశాల).

యాదవ కార్యకర్తల సమావేశం

భువనగిరి, నవం 8

భువనగిరి కామునికంత వార్డులో గతనెల 31 రాత్రి యిక్కడ (కోమురయ్య గృహములో) స్థానిక యాదవ సంఘ కార్యకర్తల సమావేశము జరిగినది.

శ్రీ డి. పాపయ్య అధ్యక్షతనవహించిరి. యాదవ వంశ పారంపర్యంగా పంపిణీయులు అవలంబించుచున్న వృత్తులు అనగా పాలు, గొర్రెల మేకల పెరిపకము ఉన్ని అభివృద్ధి పథగ్రామము వగైరా విషయములలో ప్రభుత్వము ప్రమాతము యాదవులకు సహాయపడుటలేదన వృత్తులను ప్రోత్సహించని కులసంఘము ముందుకు ఏమి పనిచేయజాలదు. యాదవసంఘీయులకున్ను వంశపారంపర్యంగా వస్తువున్న వృత్తులను ప్రోత్సహించి వారి ఆర్థిక పరిస్థితులు అభివృద్ధిపరచుచు సామాజిక, సాంఘిక ఉన్నతికి యత్నించుటయేగాక బాలబాలికలకు విద్యాభివృద్ధి కల్గించునటుల సంఘీయులను ప్రోత్సహించు కార్యక్రమములు వగైరా జరుపుటకు భువనగిరి తాలూకాలో గ్రామ సంఘాలు స్థాపించి తాలూకా కమిటీ ఏర్పరచుకొని సంఘము తరపున కార్యక్రమము జరుపుట ఎంతయో అవసరం వున్నదని సభ అధ్యక్షులు నొక్కి చెప్పుచు తాలూకాసంఘము స్థాపన చేసుకొనవలెనని సూచించారు.

శ్రీ చక్కబుడ్డి మల్లేశం ఉపన్యసించుచు సంఘబలిష్ఠత భవిష్యత్తుకార్యక్రమముల గూర్చి ప్రసంగించిరి.

తదితర ప్రముఖులు యాదవులకు నేడు జరుగుచున్న అన్యాయములను వివరించుచు ఉపన్యసించిరి.

సుమారు 150 మంది కార్యకర్తలు స్త్రీపురుషులు హాజరై యీదిగువఉదహరించిన తీర్మానములు సభవారిచే ఏకగ్రీవంగా ఆమోదించబడెను.

తాలూకా యాదవ సంఘ స్థాపన, యాదవ తరగతీయులకు తగు సౌకర్యములు మరియు గోపాల పాల విక్రయ సహకార సంఘము త్వరలో రిజిష్టరు చేయవలయునని డివ్యూటీ రిజిస్ట్రారు గారిని యీసభవారు కోరారు. .....

హైద్రాబాదు ఇంజనీర్ల సంఘ వార్షికోత్సవ సమావేశాలు ఈనెల 11, 12 తేదీలలో నారాయణగూడా వై. యం. సి. ఏ. హాలులో జరుగుతాయి. ఈసమావేశాలకు హాజరయ్యే ఇంజనీర్ల సంఘ సభ్యులకు ప్రయాణభత్యం మినహాయింపుతో క్యాజుయల్ లీవు మంజూరు చేయుటకు రాష్ట్రప్రభుత్వం అంగీకరించిందని, సెలవు యిచ్చే అధికారాన్ని చీఫ్ ఇంజనీరుకు సంక్రమింపచేసిందని తెలుస్తున్నది.

అణ్వాస్త్ర పరీక్షలు నిలిపే ఉద్దేశం లేనట్లే

అక్టోబరు విప్లవ వార్షికోత్సవ విందులో విలేఖరులగోష్ఠియందు కృశ్చేవ్ ప్రస్తావన

మాస్కో, నవం 8

రష్యా మరో ప్రళయ బాంబును ప్రయోగించబోదని రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ గతరాత్రి ప్రకటించాడు గాని ప్రస్తుతం తమ దేశంనిర్వహిస్తున్న ప్రయోగాల్ని నిలిపివేశారో లేదో మాత్రం తెలుపలేదు.

1917 రష్యా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సందర్భంగా గతరాత్రి క్రెమ్లిన్ విందులో విలేఖరులతో మాట్లాడుతూ కృశ్చేవ్ పాశ్చాత్య రాజ్యాలు అణ్వస్త్ర ప్రయోగాల్ని ఆపివేస్తే తామూ ఆపుతామని ప్రస్తావించాడు. ప్రస్తుత ప్రయోగాలు నిలిపివేయ బడ్డాయా లేదా అని తిరిగి ప్రశ్నించగా కృశ్చేవ్ "రాత్రిపూట ఆపివేస్తాం మళ్ళీ పగలుప్రారంభిస్తాం" అని నవ్వుతూ అన్నాడు. భవిష్యత్తులో కాస్మిక్ రాకెట్లు రష్యా ప్రయోగించదనికూడ ఆతడన్నాడు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితిని గురించి ప్రశ్నించగా కృశ్చేవ్ "మరోకరి కాళ్ళు మనం నలగ ద్రొక్కరాదు" అన్నాడు.

"బెర్లిన్ సమస్య జర్మనీ సమస్యల పరిష్కారానికయి ఒప్పందం కుదిరేందుకు అవసరమని పాశ్చాత్య రాజ్యాలకు ఏదితోస్తే అది చెయ్యనివ్వండి, అయితే మాత్రం జర్మనీ శాంతినంధి విషయంలో మాత్రం అనిర్ణీతముగా వేచిఉండబోము" అని మరో ప్రశ్నకు కృశ్చేవ్ జవాబిచ్చాడు.

పాశ్చాత్య పాశ్చాత్య దేశాల శిఖరాగ్ర సమావేశం ఎప్పుడు జరుగుతుంది అని ఒక విలేఖరి ప్రశ్నించగా "అదంతా విలేఖరులమీదనే ఆధారపడి ఉంటుంది. అంతా సిద్ధం అనిమీరెప్పుడు వాస్తే అప్పుడు మేం తెనీవాకు పోతాం" అని కృశ్చేవ్ అన్నాడు.

శాంతిస్నేహాల్ని బలపరచాల్సిందిగా అన్ని దేశాలకూ కృశ్చేవ్ విజ్ఞప్తి చేశాడు.

బందిపోటు దొంగచే 7 గురు హతం

గ్వాలియర్, నవం 8

మధ్యప్రదేశ్‌లో గల బందిపోటు దొంగల ముఠా నాయకులలో ఒకడయిన శ్రీపాల్ భిండ్ జిల్లాలోని ఒక గ్రామంమీద దాడిచేసిన సందర్భంగా ఆతనిచేత 7 గురు నిహతులయినట్లు నేడిక్కడికి చేరిన అధికార వర్తమానం వల్ల తెలిసింది.

వాడవాడలా జయంతి త్రయఉత్సవాలు

కప్పర్ల

కప్పర్లలో యీ నెల 1 న జయంతి త్రయ ఉత్సవాల సందర్భములో ఉదయం ప్రభాతఫేరీ జరిపారు. తర్వాత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. కృష్ణన్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్ శ్రీ కె. రాజేశ్వర్ పంచాయతీ కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ప్రతిష్ఠించారు. ఈరోజునే గ్రామ యూత్‌క్లబ్‌కు సర్పంచ్ శ్రీ రాజేశ్వర్ ప్రారంభోత్సవం చేశారు. సాయంత్రం వినోదకార్యక్రమాలునిర్వహించబడ్డాయి. ఈ పోటీ కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందినవారికి బహుమతులందచేయబడ్డాయి. యీ కిందివారు క్లబ్ సభ్యులుగా ఎన్నిక అయినారు:

యూత్‌క్లబ్ కార్యవర్గం: శ్రీ ఎస్. దేవన్న ప్రెసిడెంట్, శ్రీ ఎమ్. నారాయణ ఉపాధ్యక్షుడు, శ్రీ దేవన్న కార్యదర్శి. కె. బాబన్న సంయుక్త కార్యదర్శి, శ్రీ జి. రాములు కోశాధికారి. వి.ఎల్ డబ్ల్యు. సలహాదారుడు, శ్రీ వి. నారాయణ మార్టరు సంఘ నాయకుడు, శ్రీ జి. రాములు, శ్రీ కె. నర్సింగరావ్, జి. అన్నసభ్యులు.

కంచిరేవుపల్లిలో

పంచాయత్‌రాజ్ అవతరణోత్సవ సందర్భముగా వనపర్తి తాలూకా కంచిరేవుపల్లి గ్రామ ప్రజలు శ్రమదానంతో అప్రోచ్‌రోడ్డు నిర్మాణానికి పూనుకున్నారు. గ్రామానికి రెండు ఫర్లాంగులదూరమువయున్న మెయిన్ రోడ్డునకు యీ రోడ్డు పేయబడుచున్నది. ప్రజలు కడు ఉత్సాహంతో శ్రమదానమునకై అయత్తము కాగా గ్రామ ప్రముఖులు శ్రీయుతులు పి. హన్మంతరెడ్డి, పల్సా నారాయణ, వి. పరిశాకరరెడ్డి, ఎమ్. నారాయణరెడ్డి, చిన్నారెడ్డి తదితరులుప్రోత్సాహమిచ్చి వీలైనంత త్వరలోనిర్మాణముపూర్తి చేయుటకు ప్రయత్నించుచున్నారు.

ఆలంపల్లి

ఆలంపల్లిలో యీనెల 1వ తేదీ ఉదయం జయంతి త్రయ ఉత్సవాల సందర్భములో ప్రభాతఫేరీ, పతాకావిష్కరణ, మొదలయినవి జరిగాయి. మధ్యాహ్నం జరిగిన ఆటలపోటీలలో పాల్గొని గెలుపొందినవారికి సాయంత్రంజరిగిన సభలో బహుమతి ప్రదానం చేయబడినది. శ్రీ పీ రమల్లప్ప సభకు అధ్యక్షత వహించారు. దీనికి అధికారులు, అవధికారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెసువాదులు హాజరయినారు. శ్రీ యుతులు లింగారెడ్డి, విశ్వనాథం, మహ్మద్ హుస్సేన్, టి. నారాయణాచారి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు నాటకాలుప్రదర్శించారు. బుర్రకథ దళంచే కథ చెప్పబడినది.

ఆదిలాబాద్ సమితి బ్లాక్ గ్రామాలలో

ఆదిలాబాదు పంచాయతీ సమితి బ్లాక్ ప్రాంతములో యీ నెల 1 న పంచాయతీ రాజ్ రెండవ వార్షికోత్సవాలసందర్భములోగ్రామాలస్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామీణులు వీటిలో శ్రద్ధాసక్తులై పాల్గొని జయప్రదం చేశారు. మోడల్ గ్రామంగా పేర్కొనబడే సుంకాడిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆదిలాబాదు జిల్లా అధికారులు, సమితి బ్లాక్ అధ్యక్షులు వీటిలో పాల్గొన్నారు.

పొన్నారి లోహాడ్ ఉండంలలో కూడా ఉత్సవ కార్యక్రమాలు అత్యుత్సాహంగా జరిగాయి.

మరుకూకు

గజవెల్లి తాలూకాలోనిమరుకూకు గ్రామమున వర్గల్ బ్లాక్ డివ్యూటి ఇన్స్‌పెక్టర్ శ్రీ వి. వెంకటనర్సింహ్మస్వామి అధ్వర్యమున పంచాయతీ రాజ్య ద్వితీయ వార్షికోత్సవము యీ నెల 1 న మహా వైభవముగాజరిగినది. ఉదయము 6-30 గం॥ లకు గ్రామములో ప్రభాత్‌ఫేరి జరిగి 8 గంటలకు గ్రామ పంచాయత్ కార్యాలయమున ఝండావందనము జరుపబడినది అనంతరము విద్యార్థులకు మిఠాయి పంచబడినది. ఈఉత్సవములో గ్రామపంచాయతీ సభ్యులు, యువజన మండలి సభ్యులు గ్రామాధికారులు వి. యల్. డబ్ల్యు. మరియు ఉపాధ్యాయులేకాక గ్రామ ప్రజలు అధికముగా పాల్గొనిరి. శ్రమదానముద్వారా ఒకమైలుదూరం దానిని బాగు చేసిరి. మరియు గ్రామములోని శిథిలావస్థలో యున్న ఒక వేదికను ముఖ్యముగా యువజన మండలి సభ్యులు కలిసి బాగు పరచిరి. ఈ శ్రమదానములో 200 లమందికిపైగా పాల్గొనిరి. పాఠశాల భవనమునకు పాండురంగా శ్రమదానులగు శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ శంకు స్థాపన మొనర్చిరి. తదుపరివిద్యార్థులుమరియు యువకుల ఆటల పోటీలు జరిగినవి. సాయంతం ఆటలలో గెలుపొందిన వారికి శ్రీ విశ్వనాథశర్మ అధ్యక్షతన బహుమతులుపంచబడినవి. రాత్రిబాలురచే భజన గావింపబడినది. అనంతరం గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఒక సభ జరిగెను. సమావేశములో పంచాయతీ రాజ్యమును గురించి విద్యగురించి శ్రీ వి. వెంకట నర్సింహ్మస్వామి డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ శ్రీ వి. యల్. డబ్ల్యు. శ్రీ వి యల్. నర్సింహ్మారావు క్లబ్ అధ్యక్షుడు శ్రీ సి. వెంకట నర్సింహ్మారెడ్డి శ్రీ ఆంజనేయశర్మ, శ్రీ గోలి రాములు, శ్రీ మహేంద్రారెడ్డి ఉపన్యసించిరి.

ధర్మారావుపేట

త్రిజయంత్యుత్సవాల సందర్భంలో ఈ నెల 1న స్థానిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామపెద్దలు సంయుక్తంగా శ్రమదానంచేసి హరిజనవాడను శుభ్రపరిచారు. తర్వాత జరిగిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. భద్రయ్య, శ్రీ పి. రాజవీర్ గ్రామప్రముఖులుపంచాయతీ రాజ్యలక్ష్యాలను గురించి ప్రసంగించారు. గ్రామసర్పంచ్ శ్రీ వి. పీతాంబర్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

జూలపల్లి

జూలపల్లి గ్రామంలో యీనెల 1న పంచాయతీ రాజ్య ద్వితీయ జయంత్యుత్సవ సందర్భంలో ప్రభాతఫేరీ, పంచాయతీ కార్యాలయంపై జండా ప్రతిష్ఠ మొదలైనవి నిర్వహించబడిన అన్యతరం పిల్లలకు మిఠాయిపంచబడినది. తర్వాత శ్రమదానము, క్రీడల పోటీలు జరిగాయి. సాయంత్రం బహిరంగ సభ యేర్పాటు చేయబడినది. సభ అనంతరం వినోదకార్యక్రమాలు జరిగాయి, వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందినవారికి సర్పంచ్‌చే బహుమతు లివ్వబడినవి.

ఉరుమడ్లలో

నల్లగొండ తాలూకా "ఉరుమడ్ల" గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి యీనెల 1 వ ఒక సమిష్టి కార్యక్రమములో పంచాయతీ రాజ్య ద్వితీయ వార్షికోత్సవమును అతి వైభవముగా చేసిరి. ఆనాటికార్యక్రమంలో ప్రభాతఫేరి, జండావందనం ఆటలపోటీలు, మరియు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహింపబడినవి. సాయంత్రముగ్రామపంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ యం. నరసింహారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సభలో శ్రీయుతులు పి. శంకరయ్య సి. హెచ్. రామాచారి, జి. అంజయాచారి, జి. దుర్గారెడ్డి, కె. రాంరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. అనంతరము వినోద కార్యక్రమములు జరుపబడినవి. ఆటల పోటీలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకును, పురజనులకును అధ్యక్షులవారు బహుమానములు పంచినారు. ప్రధానోపాధ్యాయుల వారి కృతజ్ఞతలతో నాటి సభ ముగిసినది.

తిగుళ్ళ గ్రామంలో

ఆంధ్రప్రదేశ్ అవతరణ మరియు పంచాయతీ రాజ్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా గద్వాల్ తాలూకా తిగుళ్ళ గ్రామములో యీనెల 1 న ఉదయము 6 గంటలకు స్థానిక పాఠశాలవిద్యార్థులు గ్రామస్థులచే ప్రభాతఫేరి జరుపబడెను. విద్యార్థులు గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, సంయుక్తంగా ఊరేగింపు జరిపారు. పంచాయతీ ఆవరణలో బి. డి. ఓ చే, స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులవారిచే పతాకాలప్రతిష్ఠ జరిగింది. సహకార సంఘ డివ్యూటి రిజిస్ట్రారు మురికి కాలువల కట్టడములకు ప్రారంభోత్సవం చేశారు. తదుపరి గ్రామ ప్రజలచే శ్రమదానము ద్వారా 50 గజముల రోడ్డు వేయబడెను.

సాయంకాలము ఆటల పోటీలు టి. వి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగాయి. రాత్రి ఎ. ఇ ఒ వయోజన విద్యాకేంద్రము ను ప్రారంభించిరి. గ్రామ పంచాయతి ఉపాధ్యక్షులు శ్రీ కె. రఘుపతిరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. అందు గ్రామప్రముఖులు ఉపాధ్యాయులు పంచాయతీ రాజ్యపు ప్రాముఖ్యము దాని బాధ్యతలు, ప్రజల కర్తవ్యములను గూర్చి ఉపన్యసించిరి. తదుపరి స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక వినోద కార్యక్రమములు విజయవంతముగా ప్రదర్శింపబడెను. పోటీలందు పాల్గొని గెలుపొందినవారికి శాలూకా వ్యవసాయ శాఖాధికారిచే బహుమతులు పంచబడెను.

లక్ష్మీనగరములో

యీనెల 1 న లక్ష్మీనగరం గ్రామ పాఠశాలయందు ఏర్పాటు గావింపబడిన కార్యక్రమము ననుసరించి ఉదయం ప్రభాతఫేరి నలుపబడినది. అనంతరము భవాని శంకర్ పాఠశాలావరణమునందు పతాక ప్రతిష్ఠ చేశారు. శ్రమదాన కార్యక్రమము నిర్వహించిరి.

మధ్యాహ్నము పాఠశాలలో బాలబాలికల ఆటలపాటల పోటీలజరిపారు. విజయమును సాధించినవారికి శ్రీ కె. హన్మంతరావు పారితోషిక ప్రదానము చేశారు.

పోతారెడ్డిపేట

పంచాయతీ రాజ్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భముగా యీనెల 1 న పోతారెడ్డిపేట గ్రామపంచాయతిఆధ్వర్యాన ఉదయము 6 గంటలకు విద్యార్థులు యువకులచే ప్రభాతఫేరి, హరిజన తెనుగువాడలో శ్రమదానముచే 100 గజముల మురికి కాలవల త్రవ్వకము జరిగెను. మధ్యాహ్నమువిద్యార్థులు, యువకుల ఆటలపోటీలు జరిగెను. సాయంత్రము 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు విచిత్రవేషధారణ బుఱ్ఱకథ కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. సాయంత్రము 8 గంటలకు శ్రీబాలరాజయ్య (ఉపాధ్యక్షులు గ్రామ పంచాయతి) అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. శ్రీ విఠలయ్య (సూపర్ వైజర్) శ్రీ మోహన్ (గ్రామ సేవకుడు) ఉపన్యసించిరి. తరువాత సభాధ్యక్షులు పంచాయతి పాలకు ప్రజల సహకారమును ప్రశంసించిరి. తరువాత ఆటలపోటీలలో నెగ్గినవారికి శ్రీ బాలరాజయ్యగారు బహుమతులిచ్చిరి. తరువాత శ్రీ శర్మ కార్యదర్శిగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసెను.

అందోలు

అందోలులో యీ నెల 1న పంచాయతీ రాజ్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో స్థానిక పాఠశాల విద్యార్థులు ప్రభాతఫేరి, శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రముఖులు, సర్పంచ్ పంచాయతీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిట్లం

పంచాయతీరాజ్య ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో యీ నెల 1 న పిట్లంగ్రామ పొలిమేరలలోని పిట్లం పోతురెడ్డి పల్లి, హన్నపురం, గ్రామాలలో ప్రభాతఫేరీ, శ్రమదానముతో ఒక ఫర్లాంగురోడ్డు నిర్మించటం మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి పోతురెడ్డి పల్లిలో అడ్డరోడ్డు ప్రారంభించబడినది. సాయంత్రము క్రీడాపోటీలు నిర్వహించిన అనంతరం బహిరంగసభ సాంస్కృతికప్రదర్శనలు జరిగాయి. పోటీలలో గెలుపొందినవారికి సర్పంచ్ శ్రీ నీలకంఠి నారాయణచే బహుమతులందచేయబడినవి.

కుచలాపురం

జయంతి త్రయ ఉత్సవాల సందర్భములో యీనెల 1 న గ్రామములో ప్రభాతఫేరి, పంచాయతీ భవనమువద్ద జండా ప్రతిష్ఠ సభ జరిగాయి. పిల్లలకు తిను బండారాలు పంచబడ్డాయి. సభకు శ్రీ కె. గణపత్‌రావు అధ్యక్షత వహించారు. తర్వాత జరిగిన శ్రమదానంలో గ్రామ యువకులు పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

పొతంగల్

పొతంగల్ కలాన్‌లో యీనెల1న ప

రాష్ట్రీయేతర కమ్యూనిస్టులు 112 గురుమాత్రమే

మిగతాస్థానాలకు ఇతరుల్ని బలపరిచే ప్రయత్నం: ప్రజాపార్టీతో పొత్తు?

హైదరాబాద్, నవంబర్ 8

వచ్చే జనరల్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ నుండి 159 శాసనసభాస్థానాలకు 60 పార్లమెంటు స్థానాలకు పోటీ చేయనున్న భారత కమ్యూనిస్టు పార్టీ 112 గురు శాసనసభ, 16 గురు లోక్‌సభ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి శ్రీరాజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి విడుదల చేస్తూ నవంబర్ 1 నుండి 5 రోజులపాటు గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశం 116 శాసనసభ 16 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించిందని విలేకరులతో చెప్పారు 116 గురు శాసనసభ పోటీ చోట్లలో 3 గురు స్వతంత్రులు వున్నారు. వీరు అభ్యుదయ శక్తులు కలవారైనందున పార్టీ బలపరచుటకు నిర్ణయించింది. వీరిలో ఒకరు శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నామినేటెడ్ స్థానంతో సహా మొత్తం 301 స్థానములు వున్నవి పార్లమెంటు స్థానాలు 43 మిగతా 35 గురు శాసనసభ, 4 గురు పార్లమెంటు అభ్యర్థులను స్థిరపరచు అధికారం కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ కియబడింది.

లోకసభాపతి శ్రీఅనంతశయనం అయ్యంగార్ చిత్తూరునుండి పోటీ చేయనున్నందున ఆ నియోజకవర్గము నుండి తమ అభ్యర్థిని నిలుపరట.

మిగతా 160 శాసనసభ, 28 పార్లమెంటు నియోజకవర్గాలలో అభ్యుదయ గాములను బలపరచు విషయం రాష్ట్ర పార్టీ సెక్రటేరియట్ కువదలబడింది.

ముగ్గురు ప్రముఖ ఆంధ్ర కమ్యూనిస్టులు శ్రీయుతులు బసవ పున్నయ్య, చండ్రరాజేశ్వరరావు, రాజశేఖర రెడ్డి (కార్యదర్శి) శాసనసభకు గాని, పార్లమెంటుకుగాని పోటీ చేయుటలేదు.

నేడు విడుదలచేయబడినజాబితాలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెలనాగిరెడ్డి (శ్రీ పి సుందరయ్య పేర్లుకూడావున్నవి.

తక్కువసంఖ్యలో అభ్యర్థులను పోటీకి యెన్నుకొన్నందున పార్టీలబలహీనము గావున్నదనుకోరాదని, కొన్నినియోజకవర్గాలనుండిపోటీచేసి, వాటిలోతమ దృష్టిని కేంద్రీకరించి హెచ్చు స్థానాలను గెలుచుకొనుటకువుద్దేశించబడిందని శ్రీ రాజశేఖరరెడ్డి తెలిపారుం

సిద్ధాంతాలు భిన్నంగా యున్నందున స్వతంత్రపార్టీతోగాని, జనసంఘంతోగాని ఎన్నికల ఒడంబడికలు కుదుర్చుకొను ప్రశ్నే లేదని, ప్రజాపార్టీతో అట్టిది కుదిరితే కదురవచ్చని ఆయనఅన్నారు.

.....

స్వతంత్రపార్టి అభ్యర్థుల ఎంపిక

విజయవాడ, నవంబరు 8

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఎన్నికల కమిటీ రెండురోజుల సమావేశం నేడిక్కడ పూర్తయింది. వచ్చే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుండి ఈ పార్టీ ప్రధాన పోటీచేసే అభ్యర్థుల ఎంపికకై ఈ కమిటీ తిరిగి డిసెంబర్ రెండవ తేదీన సమావేశమవుతుంది.

ఈ కమిటీకి ఇంకాకొన్ని జిల్లాల నుండి అభ్యర్థుల పేర్లు అందలేదు. ఆ జిల్లాలలోనిపార్టీ సంఘాలకు ఈ నెల 25 లోగా అభ్యర్థుల పేర్లు పంపవలసినదిగా ఆదేశించనైనది. తెలంగాణా ప్రాంతంనుండి స్వతంత్రపార్టీ అభ్యర్థుల సెలక్షన్‌కై శ్రీజి అచ్చన్న అధ్యక్షతన ఒక ఉపసంఘం వేయబడింది.

—

స్లానింగ్ డెవలప్‌మెంట్ డిప్యూటీ సెక్రటరీ బి.పి ఆర్. విఠల్ ఉస్మానియా విశ్వవిద్యాలయరిజిస్ట్రార్ పదవిని స్వీకరించారు.

ఇరానలయుద్ధాలపై నిష్పాక్షిక విచారణ

కటాంగా అధ్యక్షుడు షోంబే సంసిద్ధత

ఎలిజబెత్‌విల్, నవం 8

గత సెప్టెంబర్‌లో ఐక్యరాజ్యసమితి దళాలతో కటాంగా దళాల పోరాటాలు, ఇటీవలగా ఉత్తర కటాంగాలో సరిహద్దు పోరాటాలకూ కటాంగాయే కారణమన్న ఆరోపణపై సమస్యపై సాక్షుల ద్వారా విచారణ జరిపించాలన్నందని కటాంగా అధ్యక్షుడు మోంబేగత రాత్రి ప్రకటించాడు.

కటాంగాను విదేశీ రాజకీయనలహాదారు ఉన్నారన్న ఆరోపణను కూడా షోంబే ఖండించాడు. ఐక్యరాజ్యసమితి తరపున కాంగోలో పనిచేస్తున్న దళాల యూనిట్లు సమతమ దేశాల విధానాన్ని అనుసరిస్తూ ఉంటాయనీ ఇది అనివార్యత కాలానికి సాగడం వీలులేదనీ షోంబే పేర్కొన్నాడు.

ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘంలో కటాంగాను ప్రాతినిధ్యంలేదు కాబట్టి తమ దృక్పథాన్ని స్వతంత్ర దేశాల ప్రతినిధుల ద్వారా ప్రతిబింబింప జేస్తామని షోంబే తెలిపాడు. కాంగో సమస్యను చర్చించడానికి భద్రతా సంఘం నేడు సమావేశం కాబోతున్నది.

కటాంగా ఉత్తర సరిహద్దుల్లో ఇప్పుడు ప్రశాంతస్థితి ఉందనీ కటాంగా దళాలుగాని కటాంగావిమానాలుగాని కటాంగా సరిహద్దులు దాటిపోవనీ షోంబే అన్నాడు.

ఐక్యరాజ్యసమితి కాంగో కేంద్ర ప్రభుత్వానికి సాయపడుతున్నందుకు షోంబే తిరిగి విమర్శించాడు.

షోంబే జెనీవాలోవిశ్రాంతి పిమ్మట మొన్న ఎలిజబెత్‌విల్‌కు తిరిగి వచ్చాడు.

కాంగో దళాల్ని తనసేనలు పారద్రోలినందుకు హర్షం

కటాంగా అధ్యక్షుడు షోంబే జెనీవానుండి నవంబరు 7 ఎలిజబెత్‌విల్‌కు బయలుదేరి వెళ్ళాడు. వెళ్ళేముందు షోంబే ఒక ప్రకటనచేస్తూ కాంగో కేంద్ర ప్రభుత్వము దాడికి పంపిన సేనల్ని వెనుకకుపారద్రోలడం ద్వారా కటాంగా సేనలు తమ శక్తి సామర్థ్యాల్ని ప్రదర్శించాయన్నాడు.

కిరాయి సైనికుల మాట అబద్ధం. కిరాయి సైనికులెవ్వరూ కటాంగాలో లేరని కూడా షోంబే అన్నాడు. షోంబే ప్యారిస్, బ్రాజ్‌విల్ లమీదుగా ఎలిజబెత్‌విల్ చేరుకొని 8 నెలలపాటు నిర్ణీత ఆహారం తీసుకుంటూ గడిపి తిరిగి పరీక్షకై జెనీవాకు రాగలడట.

కాంగో దళాలు కటాంగా నుండి ఉపసంహరించుకున్నా యన్నవార్తపై వ్యాఖ్యానిస్తూ షోంబే, "ఇది నేననుకున్న పరిణామమే" అన్నాడు. తనసైనికులు ఆదర్శాలకోసం సిద్ధమేననీ ఎంతటి త్యాగానికైనా వారు సిద్ధమేననీ వారు తన ఉత్తర్వుల్ని అమలు జరుపగలవారనీ వారిపట్లతకు విశ్వాసముందనీ షోంబే అన్నాడు.

తానెప్పుడైనా కేంద్ర కాంగోతో చర్చలకు సిద్ధమేననీ "అయినా కాకిల్ హాట్‌విల్ సమావేశంలో తన అరెస్టు సంఘటన, ఐక్యరాజ్య సమితి దురాక్రమణ సంఘటన ఇప్పుడు మొబుటు సేనలదాడి- ఇవన్నీ తమకు కాంగో కేంద్ర ప్రభుత్వంపట్ల నమ్మకం లేకుండాచేశాయని షోంబే తెలిపాడు.

బాగా చదువుకున్న వాళ్ళకునచ్చక పోవచ్చునట

తమరాజ్యాంగం వేరేమోస్తరుగా ఉంటుందని అయూబ్ ఖాన్

లాహోర్, నవంబరు 8

వచ్చే మార్చినెలలో ప్రకటించబడే పాకిస్తాన్ రాజ్యాంగం వేరేమోస్తరుగా ఉంటుందనీ బహుగ్రంథాలు చదివినవారికి అదినచ్చక పోవచ్చుననీ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అన్నాడు.

అలీగఢ్ ఎంతవిద్యార్థి సంఘం గతరాత్రి కరాచీలో నిర్వహించిన సర్ సయ్యద్ దినోత్సవసభలో అయూబ్ ఖాన్ యీ అభిప్రాయము వెల్లడించాడు.

రాజ్యాంగమంటే స్వర్గంనుండి దిగివచ్చే గ్రంథం. (వేదంవంటిది) కాదనీ, సలుపురు పలురకాల ఆలోచించి తయారుచేసేది కాబట్టి అవసరాలకు అనుగుణముగా మార్తుందనీ అయూబ్ నిర్వచించాడు.

ఇండియా- పాకిస్థాన్ సంబంధాల్ని ప్రస్తావించి అయూబ్‌ఖాన్ పాకిస్థాన్ తన దేశాన్నితాను తీర్చిదిద్దుకుంటున్న నేరానికి ఇంకా కుమించాలో లేదో ఇండియా తేల్చుకోలేక పోతున్నదన్నాడు.

త్వరలో అయూబ్‌ఖాన్ పాక్ పర్యటనకు వెళ్ళనున్నాడు. దానికి తేదీ నిర్ణయం కాలేదు. నేపాల్ ప్రయాణంలో మధ్యలో ఆగి ఢిల్లీలో శ్రీనెహ్రూతో చర్చలు జరిపేందుకు ఆహ్వానంమీరాలేదనివిదేశాంగమంత్రి మంజూర్ ఖాదిర్ చెప్పాడు.

—

రిపబ్లికన్‌పార్టీ వార్షిక సమావేశం

హైద్రాబాదు, నవంబరు 8

అఖిలభారత రిపబ్లికన్ పార్టీతృతీయ వార్షిక సమావేశం యీ నెల 24,25, 26, తేదీలలో పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. శివాజీ అధ్యక్షతన అలీగఢ్‌లో జరుగుతుంది. అలీగఢ్ అల్లరులవల్ల యీ సమావేశం వాయిదా వేయబడియుండెను.

.....

భారతీయ జనసంఘ సభలు

వారణాసిలో నవంబర్ 12నుండి

న్యూఢిల్లీ, నవం 8

భారతీయ జనసంఘ సర్వసభ్య సమావేశం వారణాసిలో నవంబర్ 12వ తేదీనుండి నాలుగు రోజులపాటు జరుగుతుంది. ఈ సంఘ కేంద్ర కార్యవర్గం ఒక రోజు ముందు అనగా నవంబర్ 11న సమావేశమవుతుంది.

భారతీయ జనసంఘ సర్వసభ్య సమావేశంలో దాని ఎన్నికల ప్రణాళికను ఆమోదించడం దేశం ఎదుర్కొనే వివిధ జాతీయ అంతర్జాతీయ సమస్యల పరిశీలించడం జరుగుతుంది.

జాతీయైక్యతకు కృషి సలుపాలి

షియా సమావేశంలో డా॥ కేస్కర్ హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 8

జాతీయ సమైక్యతాసాధనకు కృషి సలుపాలని నేడిచట అఖిల భారత షియా 41 వ వార్షిక సమావేశాన్ని రంభిస్తూ కేంద్ర సమాచార మంత్రి డా॥ బి. వి. కేస్కర్ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులను కోరారు.

సమావేశంచేయు తీర్మానాలు సముచిత వాతావరణాన్ని కల్పించి జాతీయ సమైక్యతాసాధనకుదోహదం చేస్తాయని డా॥ కేస్కర్ అంశించారు.

రెండురోజులపాటు జరుగు యీ సమావేశంలో దేశవివిధభాగాలనుండి 100 గురు ప్రతినిధులు పాల్గొంటారు

దేశంలో వర్గవిభేదాలుతలెత్తి అభివృద్ధికి అంతరాయం కలుగుచున్న యీతరుణంలో షియాలు దేశ వివిధ రంగాల అభివృద్ధికి సహకరించాలని ఆయనకోరారు. షియా వర్గము సంస్కృతి, విద్య, సాంఘికరంగాల్లో చేసినకృషిని డా॥ కేస్కర్ ప్రశంసించారు.

నవాబ్ తజమ్ముల్ హుసేన్ ఎం పి. అధ్యక్షోపన్యాసమిస్తూ షియాలనమ్మకాలు, కొంతభిన్నంగావున్నా భారతీయసంస్కృతి అంతర్భాగాలేనని అన్నారు.

దేశాభివృద్ధి ప్రాథమికంగా వ్యక్తిగత కృషిపై ఆధారపడివుంటుంది కనుక ప్రతియొక్కరు జాతీయాభివృద్ధికి పాటుపడాలన్నారు.

షియాసంస్థ షియాలఆర్థిక, సామాజిక వికాసానికి కృషిచేస్తుంది. అంతమాత్రానఅది మతపాటికసంస్థ అనుకోరాదని ఆయనతెలిపారు.

ఉద్యోగాల నన్వేషించే కన్నా షియాలు గృహ పరిశ్రమలను స్థాపించి ప్రభుత్వసహాయాన్నిపొందాలని ఆహ్వాన సంఘాధ్యక్షులు సూచించారు. షియాసంస్థ సదాశాంతి, సమైక్యతలకై కృషిచేస్తుందని ఆయన అన్నారు.

.....

పాఠశాలలలో "నయాపైసానిధి" పథకం

నవంబర్ 21 నుండి 10 రోజుల పాటు అమలుపరచాలని

సర్క్యులర్

హైద్రాబాదు, నవంబర్ 8

పిల్లలసంక్షేమ భారతీయ కౌన్సిల్ "నయాపైసానిధి" పథకాన్ని తమ తమ పాఠశాలలలో అమలు జరిపిన నివేదికలను అందజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విద్యా సంస్థలకు ఒక సర్క్యులర్ ద్వారా తెలియజేసింది.

"పేరెంట్స్‌డే" ను జరిపి ఆసందర్భమున పథకాన్నిగూర్చి తల్లిదండ్రులకు పిల్లలకువివరించాలని. నయాపైసా" తథకాన్ని ఆంధ్రప్రదేశ్ పాఠశాలలన్నిటిలో అమలుపరచవచ్చని, నవంబర్ 21 నుండి 30 వరకు (పదిరోజులు) నిధిని సేకరించాలని ఆ సర్క్యులర్‌లోవుంది.

కార్యక్రమప్రకారం ప్రతి విద్యార్థి 10 రోజుల్లో రోజుకు నయా పైసా చొప్పున విధికైవుంచబడు హుండీలో వేయాలి అలా వేయాలను నిర్బంధం మాత్రంవుండదుపదిరోజులతర్వాత సేకరించినమొత్తమునుపిల్లలసంక్షేమభారతీయకౌన్సిల్ గౌరవనీయ ప్రధాన కార్యదర్శి-కోశాధికారిఆంధ్రప్రదేశ్) శాఖకుపంపాలి.

పిల్లలహక్కుల సిద్ధాంతాలను ప్రపంచమంతటా తెలుపుటకు, కష్టంలోనున్న పిల్లలకు సహాయమొనర్చుటకు, పిల్లల సంక్షేమ స్థాయిని పెంచుటకు, పిల్లలశారీరక నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంచుటకు యీ కార్యక్రమ ముద్దేశించబడింది. పథకంయీనుండి ప్రతిసంవత్సరం అమలుపరచబడుతుంది.

.....

గద్వాలకు మల్లిస్ కరపత్రాల గుప్త దిగుమతి

(మా.వి)

గద్వాల, నవంబరు 8

ఇటీవల గద్వాలకు యితర ప్రాంతాలనుండి మన సంస్థలనుండి కరపత్రాలు గుప్తంగా దిగుమతి అగుచున్నవి. అక్టోబర్ 30 న అజ్మీర్‌లోని ఒక సంస్థనుండి గద్వాలకు కరపత్రాల కట్టలు బుక్‌పోస్టుద్వారా వచ్చినవి బుక్‌పోస్టు ప్యాకెటుమీద అచ్చులో యింగ్లీషులో అడ్రసు "గద్వాలపోస్టుమాస్టర్ కిరాఫ్ నవుసల్మానుకె నాపరే"అని వున్నది. దానివెనుక పంపిన సంఘంఅడ్రస్ సుదీర్ఘంగా ఇంగ్లీషులో అచ్చులో వుండినది. అడ్రసులు అచ్చులోవుండడమూ, ఆకాశరామన్న వుత్తరాలు మాదిరి పంపబడడమూ, బుక్‌పోస్టులో రావడమూ స్థానికములోని వివిధ రంగాలలోని ప్రముఖులకు ఆశ్చర్యము ఆందోళనా కలిగించుచున్నవి, స్థమత సంస్కృతుల అభివృద్ధి అనే ముసుగులో యేమైనా జరుగుటకు అవకాశాలు పడుచున్నవి అనుకుంటున్నారు.

సాంకేతిక విద్యాశాఖ పరీక్షలు

హైద్రాబాద్, నవంబర్ 8

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా శిక్షణల రాష్ట్రీయబోర్డు, హైద్రాబాదు యీక్రింది ప్రభుత్వ సాంకేతిక అనుబంధ పరీక్షలను ఈ నెలలో నిర్వహిస్తారు. ప్రతిపరీక్షకూ ఆ పరీక్ష ప్రారంభింపబడే తేదీ ఎదురుగా ఇవ్వబడింది పూర్తివివరాలతో కూడిన టైంటేబుల్ హాలు టికెట్టుతో పాటుఇవ్వబడుతుంది. ఈ పరీక్షలలో ప్రవేశానికై దరఖాస్తు చేసినవారు తాముదరఖాస్తులను పంపిన విద్యాసంస్థల ప్రిన్సిపాల్సునుండి తమ హాలు టికెట్లను పొందవచ్చును.

మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఆటోమొబైల్, రేడియో ఇంజనీరింగులలో ఆఖరు సంవత్సరపు డిప్లొమా పరీక్ష (కొత్త నిబంధనల ప్రకారం) 1961 నవంబరు 15.

మెకానికల్ ఎలెక్ట్రికల్, సివిల్, ఆటోమొబైలు రేడియో ఇంజనీరింగులలో ఆఖరు సంవత్సరపు డిప్లొమా పరీక్షలు (తెలంగాణా పాతనిబంధనలప్రకారం) 1961 నవంబరు 15.

టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగులో డిప్లొమా పరీక్ష 1961 నవంబరు 16.

మైనింగ్ ఇంజనీరింగు డిప్లొమా పరీక్ష 1961 నవంబరు 18,

టెక్నలాజికల్ డిప్లొమా పరీక్షలు (ఆంధ్రలోని పాత నిబంధనల ప్రకారము) 1961 నవంబరు 18.

సివిల్ ఇంజనీరింగులో డిప్లొమా పరీక్ష ప్రవేశానికి దరఖాస్తు చేసిన ప్రయివేటు అభ్యర్థులు- ఓవర్సీర్ పరీక్షతో ఉత్తీర్ణులైనవారు- వారికి పంపబడ్డ మెమోరాండంను ఆయా పరీక్షా కేంద్రపు ప్రధాన సూపరింటెండెంటు- ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్-కుచూపి తమ హాలు టికెట్టును పొందవచ్చును.

—

ఉస్మానియా బి.వి.ఎస్.సి;బి.ఇడి. ఫలితాలు రేపటి పత్రికలో ప్రచురింపబడును.

దివాన్ దేవిడి వద్ద
12-11-61 అదివారం ఉ. 10-00 గం.
వేలం

పెద్దమొత్తములో రంగూన్ టేల్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, మల్లీల తలుపులు ఇనుపకమ్ములు గడ్డల్లు సైజులు: 15'×8"×8" 12'×4"×2", 20'×10"×5," 12'×5"×2" మరియు నిర్మాణపు సామగ్రి ఫర్నిచర్, క్రాకరీ డ్యూరీలు, సైకిళ్ళు ఒక ఇంగ్లీషు క్వాటరీ ఛార్జర్ ఎస్టేట్ అడ్మిని స్ట్రేటర్ జనరల్, అఫీషియల్ ట్రస్టీల అనుమతిన మిస్ హిల్డామండ్ గిల్‌సన్ ఒక ఫిలిప్స్ రేడియోసెట్ మరియు అనేక రకముల గృహాలంకరణ వస్తువులు గలవు.

నవంబర్ 11 శనివారం తనిఖీ

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్

ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులను తెల్యచేయుడమేమనగా భువనగిరి నెహ్రూరోడ్ ప్రక్కన 8-4-61, 8-4-63, 8-4-64, 8-4-65 మరియు 8-4-66 నెంబర్లుగల మడిగెల యజమాని సూదగాని దుర్గయ్య గతించి 8 మాసములు అయినవి. నేను చనిపోయిన దుర్గయ్యగారి ఏకైక పుత్రుడను నాకు సంక్రమించిన ఈ ఆస్తికి వేరెవరును హక్కుదారులు భాగస్థులు లేరు. అయినను సత్తయ్య సదరు ఆస్తిని కొగిరివ్వెట్టి అప్పుచేయనున్నట్లు తెల్సినది. నా ఆస్తిపై సత్తయ్యకు ఎవరైనా అప్పు ఇచ్చిన నేను బాధ్యుడనుకాను ఎవరును సత్తయ్యకు అప్పు ఇవ్వరూడదు. మాకగు లాభనష్టములకు మీరే బాధ్యులు కాగలరు.

ఇట్లు

ఎస్. భిక్షపతి వల్దు దుర్గయ్య.
నివాసము భువనగిరి తిల్లా నల్గొండ.

రేపటి నుండి ప్రారంభం!

మిమ్ముల వినోదపరచు ఉత్తమ కథావస్తువు!

"జయం మనదే"
(తెలుగు) (కొత్త ప్రింటు)

తా॥ ఎన్. టి. రామారావు, అంజలిదేవి, రేలంగి.

మనోహర్-సికింద్రాబాద్

రేపటి నుండి గొప్పవిడుదల

ఆర్. కె. ఫిల్మ్స్

"అవార" కొత్త ప్రింటు

తా॥ రాజ్‌కపూర్, నర్గీస్, పృథ్వీరాజ్‌కపూర్

అంజలా-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

రేపు మధ్యాహ్నం 2-45 నిమిషాలకు బ్రహ్మాండమైన విడుదల!

పాటలు నృత్యాలు అద్భుతమైన కథతో మిమ్ముల ఆనందింపచేయు సాంఘిక చిత్రం

1960 లో రాష్ట్రపతి బహుమతి పొందినది.

కమల్ బ్రదర్స్

అనుమానం తెలుగు

తా: పద్మిని, శివాజీగణేశన్, ఎమ్. ఎన్. రాజం.

దర్శకత్వం:- కృష్ణన్ పంజు. మాటలు, పాటలు:- అనిశెట్టి.

ఒకేప్రాయం:

ప్రభాత్- హైద్రాబాద్ చిత్రా- సికింద్రాబాద్

ప్రతి రోజు మూడు ఆటలు 2-45, 6-15, 9.30.

లక్ష్మి-వరంగల్. తీరందాజ్-కరీంనగర్.

—కర్నాటక ఫిల్మ్స్ లిమిటెడ్, సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల. (బహార్)

రేపు 12-15 నుండి విడుదల

సిటిజన్స్ ఫిల్మ్స్‌వారి

గంగా జమున టెక్నికలర్

మ్యూజిక్: నౌషాద్ దర్శకత్వం: నితిన్‌బోస్

తా॥ దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్‌ఖాన్

-:ఒకేప్రాయం:-

ప్యాలెస్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ కమల్ హైద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-45.

అన్ని థియేటర్‌లలో 13వ తేదీ సోమవారమునుండి ప్రతి రోజు 8-15కు మ్యాటినీ

అడ్వాన్సు బుకింగ్ వేళలు: అన్ని థియేటర్లలో ఉ॥ 10 నుండి 1 గం॥ మరియు ఆటల సమయములలోను.

డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిల్మ్స్, 153, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

16వ సంయుక్త వారము

నవకేతన్స్:

హమ్‌దోనో

తా: దేవానంద్ - సంధ్యా
దేవానంద్ - సాధన

లిబర్టీ బషీర్‌బాగ్.

ఆటలు: 3-15, 6-15, 9-30.

అజంతా సికింద్రాబాద్

ఆటలు: 6-15. 9-30

మోహన్ - బ్రాంగాబాద్

—శ్రీ కాలాబీ పిక్చర్స్ విడుదల.

6 వారము!

టానీవాకర్స్ వారి

వాంటెడ్

తా॥ సయీదాఖాన్, జానీవాకర్, టానీవాకర్, విజైకుమార్, హెలెన్.

రాయల్ హైద్రాబాద్ ప్రకాష్ నుంగల్ హోల్

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

3 వ వారం

నవంబర్ 10 నుండి 12 వరకు

ప్రతిరోజు

ఉ॥ 11-0 గం॥ కు

ప్రత్యేక ఆట:

చరణదాసి

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు, అంజలీదేవి, సావిత్రి, రేలంగి.

ప్రభాత్-హైద్రాబాద్.

4 వ సంయుక్త వారం

మూతన్ ఫిల్మ్స్ సమర్పించు:

పాస్‌పోర్ట్

(పదోజనులకు మాత్రమే)

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, కె.ఎన్.సింగ్, నజీర్ హుసేన్, హెలెన్.

జమ్‌ఖండ్ - (పూర్తి ఏర్‌కండిషన్డ్) హైద్రాబాద్. ఫోన్: 85468

మరియు మనోహర్- సికింద్రాబాద్. ఫోన్: 72859

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు ప్రభాత్—నిజామాబాద్

—వాడి ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్

రేపటి నుండి గొప్పవిడుదల

రాజశ్రీ పిక్చర్స్

'శభాష్ రాముడు' (తెలుగు)

3 రోజులు మాత్రమే

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, కాంతారావు, ఆర్. నాగేశ్వరరావు, దేవిక, గిరిజ, ఎమ్. ఎన్. రాజం.

దర్శకత్వం: సి. ఎస్. రావు సంగీతం: ఘంటసాల

అశోక్- హైదాబాద్

ఆటలు: 2-30, 6-0, మరియు 9-30

13-11-61 నుండి "అభిమానం"

14 వ సంయుక్త వారం!

బడజాత్యా వాడియా బ్రదర్స్ వారి:

సంపూర్ణ రామాయణం

గేవాకలర్‌లో (హిందీ)



త్వరలో రామ వరంగల్.

బసంత్-హైద్రాబాద్ చిత్రా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N Narotham Reddy M A for the Golkonda Publications Ltd the Golkonda Printing Press Hyderabad A.P